/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
మంగళవారం
26-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 263
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

భాద్రపద మాసం, మంగళవారం, తిథి : ద్వాదశి ఉ.05.01 వరకు, నక్షత్రం: శరవణ, ఉ:09.41 వరకు, వర్జ్యం: మ.01.16-02.42 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.32-09.20 వరకు, రాహుకాలం: మ.03.06-04.36 వరకు



## 5 రోజులే గడువు

పెద్ద నోట్ల మార్పిడికి పెట్టిన డెడ్‌లైన్‌ను
ఆర్బీఐ పొడగించే అవకాశం

ఒకరోజు దేశంలోని పలు ప్రాంతాల్లోని బ్యాంకులకు సెలవు

25 నుంచి 27 వరకూ బ్యాంకులు యథావిధిగా...

5



## తమిళ నాట తంబి దూరై

తమిళనాట ట్విస్ట్..
ఎన్డీఏకు అన్నాడీఎంకే గుడ్‌బై..
బీజేపీతో అన్నాడిఎంకె తెగతెంపులు
పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో.. అన్నాడీఎంకే కీలక నిర్ణయం
బీజేపీ పార్టీతో ఉన్న పొత్తు ఒప్పందాన్ని రద్దు చేసుకున్నది

5



## రైలులో రాహుల్ హల్‌చల్

బిలాస్‌పూర్ నుంచి రాయ్‌పూర్ ట్రైన్‌లో ప్రయాణించిన రాహుల్ గాంధీ
మొన్న రైల్వే కూలీ.. నేడు రైల్వే ప్యాసింజర్.. సర్‌ప్రైజ్ చేసిన రాహుల్
దేశవ్యాప్తంగా ప్రజల్లోకి దూసుకెళ్తూ వినూత్నంగా ముందుకు...

5



## ఎన్డీయేలో తిరిగి చేరే ప్రసక్తే లేదు

ఎన్డీయే ఏడాది క్రితమే బంధం తెగిపోయింది
ఇండియా కూటమిని బలోపేతం చేయడమే లక్ష్యం
ఎన్డీయేలో తిరిగి చేరతారనే మీడియాలో వచ్చే ఊహాగాహాలను తోసిపుచ్చారు
జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్

5

### మంచిమాట

నీ గమ్యం చేరే దారిలో
ఈర్ష్య పడే కళ్ళుంటాయి.
ఎత్తిచూపే వేళ్ళుంటాయి.
వ్యంగంగా మాట్లాడే నోళ్ళు
ఉంటాయి. బెదిరావో నీ గమ్యం
చేరలేవు. సాగిపో నిరంతరంగా..
పరిస్థితులు ఎప్పుడూ స్థిరం కాదు.
కష్టం ఎప్పుడు వృథా పోదు.


శుభోదయం

# చంద్రబాబు ఉక్కు మనిషి



చిల్లర పనులతో మానసిక క్షోభకు గురిచేయలేరు
ఏం తప్పు చేశారని జైలుకు పంపారు?
చంద్రబాబు నిరంతరం ప్రజలకోసం కష్టపడే మనిషి
మాది ఇతరుల సొమ్ముకు ఆశపడే కుటుంబం కాదు
నా కంపెనీలో 2 శాతం అమ్ముకున్నా.. రూ.400 కోట్లు వస్తాయి
జగ్గంపేట దీక్ష శిబిరంలో నారా భువనేశ్వరి

**లక్ష సంతకాల ఉద్యమంలో..**



చంద్రబాబు ఉక్కుమనిషి.. ఆయన ఆత్మవిశ్వాసం ఎంతో గొప్పది.. చిల్లర పనులతో ఆయన్ను మానసిక క్షోభకు గురిచేయలేరు.. టీడీపీ కార్యకర్తలైన మా బిడ్డలు పార్టీకి వెన్నెముకలాంటి వాళ్లని, వాళ్లే లేకుంటే పార్టీ లేదు.. బిడ్డల్లాంటి కార్యకర్తలు నిరాహార దీక్ష చేస్తుంటే లాఠీలతో కొట్టడం బాధాకరం.. పోలీసులు ఏం చేసినా తమ బిడ్డలు బెదరరని, టీడీపీ కుటుంబానికి పెద్ద చంద్రబాబు.. పార్టీ జెండా రెపరెపలాడాలని వారి జీవితాలనే ఫణంగా పెట్టారని, మహిళలు అన్న సంగతి కూడా మర్చిపోయి పోలీసులు ఇష్టానుసారంగా లాగిపడేస్తున్నారు.. -నారా భువనేశ్వరి

**కాకినాడ, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** ప్రజల కోసం పోరాడే మనిషిని.. జనం కోసం రాత్రీపగలూ కష్టపడే నాయకుడిని జైలులో నిర్బంధించడం బాధాకరమని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడి సతీమణి భువనేశ్వరి ఆవేదన వ్యక్తంచేశారు. ఏ తప్పూ చేయని వ్యక్తికి అవినీతి మరక అంటించి జైలులో పెట్టారని... ప్రజల ఆదరాభిమానాలే ఆయనకు రక్ష అని అన్నారు. చంద్రబాబు ఎలాంటి వారో.. ఆయన చేసిన తప్పేమిటో ప్రజలే ఆలోచించి నిర్ణయించాలని కోరారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ కాకినాడ జిల్లా జగ్గంపేటలో చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని సోమవారం ఎన్టీఆర్ కుమార్తెలు భువనేశ్వరి, లోకేశ్వరి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించిన అనంతరం భువనేశ్వరి ప్రసంగించారు.

**వీసాలు.. పాస్‌పోర్టులు కావాలా?**

'తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రావాలంటే వీసాలు, పాస్ పోర్టులు అవసరమా? ప్రజాస్వామ్యంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ ఉంది.. ప్రజలు టెర్రరిస్టులా? చంద్రబాబుకు మద్దతుగా ప్రజలు శాంతియుతంగా ప్రదర్శనలు చేస్తుంటే ప్రభుత్వానికి, పోలీసులకు ఎందుకు భయం? ఐటీ ఉద్యోగులు.. తమ కుటుంబాలతో కలసి శాంతియుతంగా సంఘీభావం తెలిపేందుకు కార్లలో ర్యాలీగా హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం రావాలని నిర్ణయించారు. పోలీసులు ..మిగతా 2లో



## 72అడుగుల ఎత్తైన దీన్‌దయాళ్ విగ్రహావిష్కరణ

విగ్రహాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించిన మోడీ
పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ జీవితం అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకం : ప్రధాని మోడీ

వివరాలు..5లో

## కాంగ్రెస్ తుప్పుపట్టిన ఇనుములాంటిది

వర్షంలో నానితే పూర్తిగా నాశనమే!
అవినీతిలో కూరుకుపోయిన వంశపారంపర్య పార్టీ
వాళ్లకు కష్టాలు తెలియవు.. అందుకే ఎలాంటి అభివృద్ధి చేయలేదు:ప్రధాని
కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే మళ్లీ రాష్ట్రాన్ని రోగిష్టిగా మారుస్తుంది
దీన్ దయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాలకు ఆదర్శం
బీజేపీ కార్యకర్తల మహాకుంభ్ కార్యక్రమంలో ప్రధాని మోడీ



## బెయిల్ పిటిషన్‌పై నేడు విచారణ

మరో ఐదు రోజులు..
చంద్రబాబును కస్టడీకి ఇవ్వండి
సీఐడీ పిటిషన్ దాఖలు బెయిలు, కస్టడీ పిటిషన్లను నేడు ఒకేసారి విచారిస్తామన్న ఏసీబీ కోర్టు
సామాజిక మాధ్యమాల్లోని చెత్తంతా కౌంటర్‌లో ఎందుకు రాశారు?
సీఐడీ తీరుపై న్యాయాధికారి అసహనం

**విజయవాడ, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** నైపుణ్యాభివృద్ధి సంస్థ కేసులో చంద్రబాబును మరో ఐదు రోజులు పోలీసు కస్టడీకి ఇవ్వాలని అభ్యర్థిస్తూ ఏపీ సీఐడీ సోమవారం విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిష్న కౌంటర్ వేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులకు ఏసీబీ కోర్టు సూచించింది. చంద్రబాబు దాఖలు చేసిన బెయిలు పిటిషన్, సీఐడీ తాజాగా దాఖలు చేసిన కస్టడీ పిటిషన్ను కలిపి ఒకేసారి విచారించి, రెండింటిపై ఒకేసారి నిర్ణయాన్ని వెల్లడిసామని పేర్కొంది. వాదనలు వినేందుకు విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఏసీబీ కోర్టు న్యాయాధికారి హిమబిందు సోమవారం ఈమేరకు ఉత్తర్వులిచ్చారు. ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) నిధుల ..మిగతా 2లో



## రాష్ట్రంలో భూ సంస్కరణలు ఓ విప్లవం

నాలుగేళ్లలోనే సీఎం జగన్ తెచ్చిన సంస్కరణలివి
భూమిని కొనేందుకే రూ.12 వేల కోట్లు ఖర్చు
ఎసైన్డ్ భూములను 20 ఏళ్ల తర్వాత బదలాయించుకోవచ్చు
అసైన్డ్ భూముల చట్ట సవరణ, రీ సర్వేపై అసెంబ్లీలో జరిగిన చర్చలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు
ఆర్టీసీ నియమావళి ప్రకారం పీటీడీ ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలుమొత్తం పది బిల్లులకు శాసనసభ ఆమోదం

**అమరావతి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** శాసనసభలో సోమవారం పది బిల్లులు ఆమోదం పొందాయి. వీటిపై ఎటువంటి చర్చ లేకుండానే, సవరణలు ఎందుకు చేస్తున్నారనే వివరాలను మంత్రులు తెలియజేసిన వెంటనే అన్ని బిల్లులకు ఆమోదం లభించింది. ఎసైన్డ్ భూములను పొందిన నాటి నుంచి 20 ఏళ్ల తర్వాత, ఇంటి స్థలాలను పదేళ్ల తర్వాత బదలాయించే హక్కు కల్పిస్తూ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రవేశపెట్టిన ఏపీ ఎసైన్డ్ భూముల సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. ఉమ్మడి రాష్ట్రంలో భూదాన్, గ్రామ్దాన్ చట్టం అమల్లో ఉండేది. ప్రస్తుతం తెలంగాణ విడిపోయినందున దానికి అనుగుణంగా కొన్ని మార్పులతోపాటు, భూదాన్ ద్వారా వచ్చిన భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపు, భూదాన్ బోర్డును ప్రభుత్వం నియమించేలా సవరణలతో మంత్రి ధర్మాన ప్రవేశపెట్టిన బిల్లును సభ ఆమోదించింది. ప్రజా రవాణాశాఖలో విలీనమైన ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం ఇంకా సీసీఏ నియమావళి రూపొందించలేదు. దీంతో ఆర్టీసీ పాత నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగులమైన ..మిగతా 2లో



## ఎస్సీలకు అగ్రతాంబూలం!

బాబు ఐదేళ్ల పాలనలో ఖర్చు చేసింది కేవలం రూ.35,250.46 కోట్లు!
వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలోనే చేసిన ఖర్చు రూ.63,689 కోట్లు!
శాసనసభ ప్రశ్నోత్తరాల్లో మంత్రి మేరుగు నాగార్జున..

**అమరావతి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** స్వాతంత్ర్యం వచ్చాక ఎస్సీల సంక్షేమం కోసం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నాం.. ఏపీ చరిత్రలో దళితుల సంక్షేమానికి పెద్దపీట వేసిన సీఎం దివంగత వైఎస్సార్ అయితే, ఆయనకంటే మిన్నగా ఎస్సీల సంక్షేమానికి అగ్రతాంబూలం ఇస్తున్న నేత సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. ..మిగతా 2లో



## ప్రాథమిక ఆధారాలు లేవు..!

చంద్రబాబుపై కేసు నూటికి లక్ష శాతం కక్ష సాధింపే
సంబంధం లేని కేసులో చంద్రబాబును ఇరికించారు
టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

## బాబును బీసీలు నమ్మరు కాబట్టే పవన్‌ను తెచ్చుకున్నారు



బలహీన వర్గాలను అన్ని రకాలుగా మోసం చేసిన బాబు
అచ్చెన్నాయుడికి కనీస గౌరవం లేదు..
అధ్యక్ష పదవి ఇచ్చాడే కానీ ప్రాధాన్యత ఇవ్వలేదు
మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ
టీడీపీ పార్టీ బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

వివరాలు... 2లో

## వైభవంగా శ్రీవారి రథోత్సవం



భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు
గోవిందనామస్మరణతో మారుమోగిన మాడవీధులు

3

# రాష్ట్రంలో భూ సంస్కరణలు ఓ విప్లవం

(మొదటిపేజీ తరువాయి)

తమపై ఆర్టీసీ నిబంధనల ప్రకారం ఎలా చర్యలు తీసుకుంటారని కొందరు ఉద్యోగులు న్యాయస్థానాలను ఆశ్రయించి స్టే పొందుతున్నారు. ఈ నేపథ్యంలో సీసీఏ నియమాలు రూపొందించే వరకు, ఆర్టీసీ నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు వీలు కల్పిస్తూ చట్ట సవరణ బిల్లును రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ప్రవేశపెట్టగా, దీనికి ఆమోదం లభించింది.

నాలుగు చక్రాల సరకు రవాణా ఆటోలకు జీవిత పన్ను బదులు త్రైమాసిక పన్ను వసూళ్లకు వీలు కల్పించడం, మోటారు వాహన చట్టంలో వాహన ధర అంటే ఇన్వాయిస్ ప్రకారం అని పరిగణనలోకి తీసుకునేలా రెండు వేర్వేరు సవరణ బిల్లులను మంత్రి విశ్వరూప్ ప్రవేశపెట్టగా సభ ఆమోదం పొందాయి.

కళాశాలలు ప్రైవేటు విశ్వవిద్యాలయాలుగా మారాలన్నా, కొత్తగా ఏర్పాటు చేయాలన్నా.. వాటికి టైమ్స్, క్యూఎస్ ఇచ్చే తొలి 100 ర్యాంకుల్లో ఉన్న వర్సిటీల్లో ఏదైనా ఒకదానితో ఒప్పందం చేసుకొని, జాయింట్ సర్టిఫికేషన్ ఇచ్చేలా ప్రైవేటు విశ్వవిద్యాలయాల సవరణ బిల్లును విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రవేశపెట్టగా ఆమోదం లభించింది.

విశ్వవిద్యాలయాల్లో బోధన సిబ్బంది నియామకాలకు ఏపీపీఎస్సీ ప్రాథమిక పరీక్ష నిర్వహించేలా గతంలో 13 వర్సిటీలకు మాత్రమే అవకాశం ఉండగా, రాష్ట్రంలో మిగిలిన వాటికి కూడా ఇదే విధానం వర్తించేలా సవరణ బిల్లును సీఎం జగన్ తరపున వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రవేశపెట్టగా సభలో ఆమోదం లభించింది.

దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాలు, సంస్థల ఆదాయ పరిమితులు మార్చడం, కౌలు, లైసెన్సు గడువు ముగిసినా ఖాళీచేయకుండా ఆక్రమణలో ఉన్నవారిపై బెయిల్ లభించని కేసులు పెట్టడం, వీటిపై సంబంధిత ఈవోలు, ఆపై అధికారులు చర్యలు తీసుకునే అధికారాన్ని కల్పించే సవరణ బిల్లును ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ ప్రవేశపెట్టగా సభ ఆమోదం తెలిపింది.

బధిరుల టెన్నిస్ జట్టు భారత కెప్టెన్ షేక్ జఫ్రీన్‌కు క్రీడల కేటగిరీలో సహకారశాఖలో సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్గా గ్రూప్-1 సర్వీసులో నియమించేలా.. ఏపీ పబ్లిక్ సర్వీసుల నియామకాల క్రమబద్ధీకరణ చట్టాన్ని సవరించే బిల్లును ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది.

జీఎస్టీ కౌన్సిల్ తీసుకునే నిర్ణయాలను ఆయా రాష్ట్రాలు అమలు చేయాల్సి ఉంటుందని, ఇటువంటి పలు సవరణలకు చెందిన బిల్లును ఆర్థిక మంత్రి బుగ్గన ప్రవేశపెట్టగా సభ ఆమోదం తెలిపింది.

# ఎస్సీలకు అగ్రతాంబూలం!

(మొదటిపేజీ తరువాయి)

అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా ఎస్సీల కోసమే ఏకంగా రూ.63,689 కోట్లు ఖర్చు చేశామన్నారు. శాసనసభ సమావేశాల మూడో రోజు సోమవారం ఉదయం జరిగిన ప్రశ్నోత్తరాల్లో సభ్యులడిగిన ప్రశ్నలకు మంత్రి నాగార్జున సమాధానం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాల పథకాల్లో లబ్ధి ఎస్సీ, ఎస్టీలే ఎక్కువగా పొందుతున్నారని చెప్పారు. డీబీటీ ద్వారా.. వసతి దీవెన కింద రూ.834.96 కోట్లు, జగనన్న విద్యా దీవెన కింద రూ.2,081.54 కోట్లు, జగనన్న విదేశీ విద్యా దీవెన ద్వారా రూ.14.97 కోట్లు, రైతు భరోసా కింద రూ.3,202.15 కోట్లు, సున్నా వడ్డీ పంట రుణాల కింద రూ.83.38 కోట్లు, ఉచిత పంటల బీమా ద్వారా రూ.393.06 కోట్లు, ఇన్పుట్ సబ్సిడీ కింద రూ.160.23 కోట్లు, మత్స్యకార భరోసా రూ.6.10 కోట్లు, డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీ పథకం కింద రూ.817.61 కోట్లు, పెన్షన్ కానుక రూపంలో రూ.13,410.52 కోట్లు, వైఎస్సార్ చేయూత కింద రూ.3,353.37 కోట్లు, ఆసరా కింద రూ.3,721.92 కోట్లు, వైఎస్సార్ బీమా కింద రూ.449.40 కోట్లు, నేతన్ననేస్తం కింద రూ.10.61 కోట్లు, చేదోడు కింద రూ.71.19 కోట్లు, లా నేస్తం రూపంలో రూ.8.85 కోట్లు, వాహన మిత్ర కింద రూ.244.91 కోట్లు, ఆరోగ్య ఆసరా కింద రూ.170.94 కోట్లు, ఆరోగ్యశ్రీ కింద రూ.1,425.81 కోట్లు, కళ్యాణమస్తు కింద రూ.102.25 కోట్లు.. ఇలా పలు పథకాల కింద మొత్తంగా రూ.60,530.71 కోట్లు ఖర్చుచేసినట్టు చెప్పారు. ఇతర సాంఘిక సంక్షేమ శాఖల ద్వారా చేసిన ఖర్చుతో కలుపుకుంటే ఇప్పటి వరకు రూ.63,689 కోట్లు ఖర్చు చేసినట్టు వెల్లడించారు. గత ప్రభుత్వం 2014-19 మధ్యలో ఎస్సీల సంక్షేమానికి కేవలం రూ.35,250.46 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. విద్యా దీవెన పథకాన్ని పీజీ స్థాయి వరకు వర్తింపజేస్తే.. ఎస్సీలకు మేలు జరుగుతుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు కోరారు. భూమిలేని ఎస్సీలకు కనీసం 50 సెంట్ల స్థలం ఇచ్చే ప్రతిపాదనను సీఎం పరిశీలించాలని గూడూరు ఎమ్మెల్యే వి.వరప్రసాద్ కోరారు. గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ ఎస్సీల కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంపై దృష్టి సారించాలన్నారు.

### పార్లమెంటరీ నియోజకవర్గానికి ఒక ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ : మంత్రి కాకాణి

రాష్ట్రంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. ప్రశ్నోత్తరాలలో సభ్యులడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ తొలి దశలో రూ.1,250 కోట్లతో 9 సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, 13 సెకండరీ మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పరిపాలనామోదం ఇచ్చినట్టు తెలిపారు. 34 కోల్ స్టోరేజ్లు నిర్మించగా.. ఇప్పటికే 29 కోల్ స్టోరేజ్లకు రూ.24.54 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. అలాగే రూ.117.29 కోట్లతో 1932 సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు, రూ.1,069.59 కోట్లతో 44 ఇతర ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు.

### వైఎస్సార్ బీమా కింద 100 శాతం ప్రభుత్వమే చెల్లిస్తోంది.. : మంత్రి గుమ్మనూరు

కార్మిక శాఖమంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పీఎంజేజేబీవై, ఏఏబీవై, పీఎంఎస్బీవై పథకాలను కేంద్రం నిలిపివేయడంతో రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ బీమా పథకం కింద పేద, దారిద్ర్యరేఖకు దిగువనున్న వారందరికీ 100 శాతం ప్రీమియంను భరిస్తూ బీమా కవరేజ్ కల్పిస్తోందన్నారు.

# చంద్రబాబు ఉక్కు మనిషి

(మొదటిపేజీ తరువాయి)

భయపడిపోయి అందర్నీ ఎక్కడికక్కడ ఆపేశారు. వాళ్లున్న హోటల్ గదులకు తాళాలు వేశారు. సెల్ఫోన్లు తీసుకుని మెసేజ్లు చూశారు. పోలీసుల చర్యలను ఖండిస్తున్నా' అని భువనేశ్వరి అన్నారు.

### చంద్రబాబు సంపద సృష్టించే నాయకుడు

'హైదరాబాద్లో రాళ్లూ రప్పలున్న ప్రాంతంలో చంద్రబాబు హైటెక్ సిటీని నిర్మించారు. కనీస సౌకర్యాలు లేని ప్రాంతంలో హైటెక్ సిటీ ఏమిటని అందరూ నవ్వుకున్నారు. ఇప్పుడు అక్కడ వేలాది మంది ఉద్యోగాలు చేస్తున్నారు. ఐటీ ఉత్పత్తుల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. చంద్రబాబు సంపద సృష్టించే నాయకుడు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంతోమంది లబ్ధిపొందారు. పలువురు ఉన్నత స్థాయికి చేరి సొంతంగా కంపెనీలు పెట్టి సీఈవో స్థాయికి ఎదిగారు' అని భువనేశ్వరి గుర్తుచేశారు.

### సింహంలా గర్జించి.. కసితో బయటకొస్తారు..

'చంద్రబాబు నాకు హెరిటేజ్ బాధ్యతను అప్పగించారు. నాకు సమయం లేదు... సంస్థ గురించి నువ్వే తెలుసుకో.. నువ్వే చూసుకో... అని అన్నారు. నేను ఎవర్నీ ఏమీ అడగలేదు. మూడు నెలల్లో కంపెనీని ఎలా నడిపించాలో నేర్చుకున్నా.. ఇప్పుడు నా కోడలు సహకరిస్తూ సంస్థను ముందుకు తీసుకెళ్తోంది' అని భువనేశ్వరి తెలిపారు. 'మహిళలను తక్కువ అంచనా వేయకండి.. పురుషుల కంటే ఎక్కువశక్తి ఉంది. మహిళల్లో దుర్గాదేవి, ఝాన్సీరాణిల శక్తి ఉంది. అనుకుంటే ఏదైనా బద్దలుగొట్టి ముందుకు వెళ్లగలరు. ఎప్పుడూ బయటకు రాని మహిళలు చంద్రబాబు కోసం ముందుకొస్తున్నారు. మీరు చూపించే ప్రేమ, అభిధమానం మాకు కొండంత బలం. ప్రభుత్వం అన్నీ మరచిపోయి రెచ్చగొడుతోంది. ఆయన సింహంలా గర్జించి మరింత కసితో బయటకొస్తారు' అని భువనేశ్వరి అన్నారు. ఎన్నికల కోసం ప్రభుత్వం ఎన్నో కుయుక్తులు పన్నుతోందని, మన ఓట్లన్నీ తీసేస్తోందని, మీరంతా వెళ్లి మీ ఓటు ఉందో లేదో చూసుకోండి.. అని ప్రజలకు సూచించారు.



### రాష్ట్ర అభివృద్ధికి పాటుపడటం తప్పా..

చంద్రబాబు ప్రజల కోసం పోరాడే మనిషి. ఆయన ఊపిరి ఎప్పుడూ ప్రజలు.. ప్రజలు.. అంటుంది. కుటుంబం ఏమైనా పర్వాలేదు... జనం బాగుండాలని తపిస్తూ... రాత్రీపగలూ కష్టపడే మనిషిని ఈ ప్రభుత్వం జైలుకు పంపింది. రాష్ట్ర అభివృద్ధికి కష్టపడటం.. స్కిల్ డెవలప్మెంట్ తీసుకొచ్చి ఎంతోమందిని ఉన్నత స్థాయికి ఎదిగేలా చేయడం చంద్రబాబు తప్పా? మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, అంబేడ్కర్, జవహర్లాల్ నెహ్రూ లాంటి నేతలు దేశ స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లారు. అలాగే ప్రజల కోసం చంద్రబాబు జైలుకు వెళ్లారని నేను భావిస్తున్నాను. జనం హక్కుల్ని కాపాడేందుకే ఆయన జైలుకు వెళ్లారు తప్ప.. తప్పుచేసి కాదు.

### నా కంపెనీలో 2 శాతం అమ్ముకున్నా.. రూ.400 కోట్లు వస్తుంది: నారా భువనేశ్వరి

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లని నమ్మిన మహనీయుడు... మా నాన్న ఎన్టీఆర్. మా కుటుంబం ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తోంది. మేం ఇతరుల సొమ్ము కోసం రాజకీయాల్లోకి రాలేదు. ఒకరి సొమ్ముపై ఆశపడితే.. అది ఎలా వస్తుందో అలాగే పోతుంది. జీవితాన్ని నాశనం చేస్తుంది. నేనొక కంపెనీని నడుపుతున్నా. దాంట్లో 2 శాతం అమ్ముకున్నా రూ.400 కోట్లు వస్తుంది. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు... ఎన్టీఆర్ ట్రస్టు స్థాపించారు. దానికి మేనేజింగ్ ట్రస్టీని నేను. జాతీయ, అంతర్జాతీయ స్థాయుల్లో రూ.కోట్లు వెచ్చిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం. ట్రస్ట్ ద్వారా రెండు వేల మంది అనాథ పిల్లలను ఉచితంగా చదివిస్తున్నాం. విపత్తుల సమయంలో ప్రభుత్వం కంటే ముందుగానే ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నాం.

### లక్ష సంతకాల ఉద్యమంలో..

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ.. 'బాబు కోసం.. మేము సైతం'.. పేరుతో కాకినాడ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో లక్ష సంతకాల సేకరణను ప్రారంభించారు. సమస్యను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో తొలి సంతకాన్ని భువనేశ్వరి చేశారు. కష్టకాలంలో మద్దతు ఇస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అక్కడున్న మహిళలు, టీడీపీ శ్రేణులు... 'సైకో పోవాలి.. బాబు రావాలి'.. 'చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి' అంటూ నినదించారు. కార్యక్రమంలో టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, టీడీపీ నాయకులు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు, తుని నియోజకవర్గ ఇన్చార్జులు వరుపుల సత్యప్రభ, యనమల దివ్య తదితరులు పాల్గొన్నారు.

# బెయిల్ పిటిషన్‌పై నేడు విచారణ

(మొదటిపేజీ తరువాయి)

వినియోగంలో అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలతో చంద్రబాబును సీఐడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆయన రాజమహేంద్రవరం కారాగారంలో జ్యుడిషియల్ రిమాండ్లో ఉన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో ప్రశ్నించేందుకు న్యాయస్థానం... చంద్రబాబును సీఐడీ కస్టడీకి ఇచ్చిన విషయం విదితమే.

### కస్టడీ ముగిసిన రోజే పొడిగించాలని కోరలేదేం?

తనకు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏసీబీ కోర్టు మంగళవారం విచారణ జరపాల్సి ఉంది. ఈ సమయంలో సీఐడీ తాజాగా పిటిషన్ దాఖలు చేసి మరో ఐదు రోజులు పోలీసు కస్టడీకి ఇవ్వాలని కోరింది. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు ప్రమోద్కుమార్ దూబే, దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ.. బెయిలు పిటిష్న విచారణ జరగకుండా అడ్డుకునేందుకే సీఐడీ ఒకదాని తర్వాత మరొక పిటిషన్ వేస్తోందన్నారు. అందులో భాగంగానే తాజాగా కస్టడీ పిటిషన్ వేసిందన్నారు. రెండు రోజుల కస్టడీ ఈ నెల 24తో ముగిసినప్పుడు అదేరోజు కస్టడీ పొడిగించాలని సీఐడీ ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. పిటిషనర్ కారాగారంలో ఉన్నారని, ఈ వ్యవహారం వ్యక్తిగత స్వేచ్ఛతో ముడిపడి ఉందన్నారు. బెయిలు పిటిష్న విచారణ జరపాలని కోరారు.

### కస్టడీని కోరవచ్చు: అదనపు ఏజీ

సీఐడీ తరపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్రెడ్డి వాదనలు వినిపిస్తూ... చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు ఆదేశాలతో.. కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టులో ఆరు రోజుల పాటు విచారణ జరగలేదన్నారు. ఈ నేపథ్యంలో మరో ఐదు రోజుల కస్టడీని తాము కోరవచ్చన్నారు. కస్టడీ పిటిషన్ను పరిష్కరించే దాకా బెయిలు పిటిష్న విచారణ చేపట్టడానికి వీల్లేదన్నారు. ఆ మేరకు మెమో వేశామన్నారు. ఆ వాదనలపై చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఆ మెమోపై న్యాయస్థానం ఏదో ఒక నిర్ణయం.. వెల్లడించాకే (అంగీకరించడమా? లేదా తిరస్కరించడమా?) మిగతా విషయాలపై విచారణ జరపాలని కోరారు. మెమోపై నిర్ణయం వెల్లడించాలని కోర్టును పట్టుబట్టలేరని న్యాయాధికారి పేర్కొన్నారు. రెండు(బెయిలు, కస్టడీ) పిటిషన్లను ఒకేసారి విచారించి, నిర్ణయాన్ని వెల్లడిస్తానని స్పష్టంచేశారు. విచారణను మంగళవారానికి వాయిదా వేశారు.

### న్యాయస్థానానికి వాటితో ఏం సంబంధం?

చంద్రబాబు దాఖలుచేసిన బెయిలు పిటిషన్‌పై సీఐడీ కౌంటర్ వేసిం ది. సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తిలో ఉన్న అభ్యంతరకర అంశాలను ఆ కౌంటర్లో పేర్కొనడంపై న్యాయాధికారి తీవ్ర అభ్యంతరం తెలిపారు. సామాజిక మాధ్యమాల్లోని చెత్తంతా కౌంటర్లో ఎందుకు రాశారని సీఐడీని ప్రశ్నించారు. కోర్టుకు వాటితో ఏం సంబంధం అని అన్నారు. సంబంధిత పేరాలను తొలగించి తాజాగా కౌంటర్ వేయాలని సూచించారు. లేనిపక్షంలో ఈ వ్యవహారంపై తాను విచారణ చేపట్టబోనన్నారు. దీంతో సంబంధిత పేరాలను తొలగించిన సీఐడీ.. సవరించిన కౌంటర్ను దాఖలు చేసింది. చంద్రబాబు రెండు రోజుల పోలీసు కస్టడీ విచారణకు సంబంధించిన వివరాలను సీల్ కవర్లో సీఐడీ అధికారులు... ఏసీబీ కోర్టుకు అందించారు. నంద్యాలలో తనను అదుపులోకి తీసుకున్నప్పుడు దర్యాప్తు సంస్థకు చెందిన అధికారులు ఎవరితో మాట్లాడారు? ఎప్పుడెప్పుడు ఎవరికి సమాచారం చేరవేశారు? అనే విషయాలను తేల్చేందుకు సంబంధిత అధికారుల సెల్ఫోన్ కాల్ రికార్డుల డేటాను భద్రపరిచేలా ఆదేశాలివ్వాలని చంద్రబాబు దాఖలు చేసిన వ్యాజ్యంలోనూ మంగళవారం వాదనలు వింటామని కోర్టు చెప్పింది.

### నోట్ ఫైళ్ల ఆచూకీ కోసం..

న్యాయస్థానం ఇచ్చిన పోలీసు కస్టడీ ఉత్తర్వులను అధ్యయనం చేయకుండా దర్యాప్తు అధికారి అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేనని మొదటి రోజు విచారణ(ఈనెల 23న)లో చంద్రబాబు చెప్పినట్లు... సీఐడీ డీఎస్పీ తాజాగా దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లో పేర్కొన్నారు. ఎలాంటి దస్త్రాలు, సాక్ష్యాధారాలూ ఇవ్వకుండా, న్యాయవాదిని సంప్రదించే అవకాశం ఇవ్వకుండా తనను కస్టడీలోకి తీసుకున్నారని చంద్రబాబు చెప్పారన్నారు. ఇరువైపు వాదనలు విన్న తర్వాతే కోర్టు.. కస్టడీకి ఇచ్చిందని తాము చంద్రబాబుకు తెలిపామన్నారు. వివరాలు రాబట్టేందుకు వీల్లేకుండా చంద్రబాబు కాలయాపన చేశారన్నారు. వీడియో రికార్డులు ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ కేసులో ముఖ్యమైన నోట్ ఫైళ్లు కనిపించకుండా పోయాయని, వాటి ఆచూకీని కనుగొనేందుకు చంద్రబాబు కస్టడీ అవసరం అన్నారు.

# ప్రాథమిక ఆధారాలు లేవు..!

అమరావతి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్): చంద్రబాబుపై కేసు నూటికి లక్ష శాతం కక్ష సాధింపే అన్నారు టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు.. రాజమండ్రి సెంట్రల్ జైలులో నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణితో కలిసి చంద్రబాబును ములాకత్ అయిన అచ్చెన్నాయుడు.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. సంబంధం లేని కేసులో చంద్రబాబును ఇరికించారు. కేసుకు సంబంధించి కనీస ఆధారాలు కూడా లేకుండా తప్పుడు కేసులు పెట్టారని విమర్శించారు. ఇటువంటి కేసుకు భారతదేశ ప్రజాస్వామ్యక వ్యవస్థలో ఎప్పుడు చూసి ఉండరన్న ఆయన.. కేసు కట్టాలంటే ఆధారంగా కనీసం చిన్న క్లూ ఉండాలి.. కానీ, ఈ కేసులో ప్రాథమిక ఆధారాలు కూడా లేవన్నారు. ఇవాళ్టికి 16 రోజులైంది ఎక్కడ చిన్న ఆధారం కూడా చూపించలేని పరిస్థితిలో ఉన్నారని.. ప్రభుత్వం వాస్తవాలు ప్రజానీకానికి చెప్పటం లేదు.. బయటకు చెప్పాలనుకున్న విషయాలు సెలెక్ట్ చేసి వాటిని మాత్రమే బయటికి చెపుతున్నారని మండిపడ్డారు. రెండు రోజులు సీఐడీ కస్టడీకి తీసుకున్నారు మొన్న 11 ప్రశ్నలు, నిన్న 22 ప్రశ్నలు.. మొత్తం 33 ప్రశ్నలు రెండు రోజుల్లో చంద్రబాబును అడిగారు. ఈ కేసుకు సంబంధించి డబ్బుల మళ్లింపు, ఎవరి అకౌంట్‌కి అయినా చేరుకుందా.. కనీసం పార్టీకి అయినా అన్న విషయాల్లో ఒక్క ఆధారం కూడా చూపలేకపోయారు విమర్శించారు అచ్చెన్నాయుడు. సీఐడీ విచారణలో అధికారులు సంబంధం లేని ప్రశ్నలు చంద్రబాబు ను అడిగరన్న ఆయన.. వారు అడిగిన 33 ప్రశ్నలకు ప్రతి ఒక్కదానికి రేపు మేం సమాధానం ఇస్తామని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్ర ప్రజా శ్రేయస్సుకోసం లక్షల కోట్ల రూపాయలు చంద్రబాబు ఖర్చు పెట్టారు.. కేవలం 331 కోట్లు ఖర్చు పెట్టారంటూ ఆరోపణలు చేసి జైలుకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర, తెలంగాణ తో పాటు 70 దేశాల్లో చదువుకున్న ఉద్యోగాలు చేస్తున్న యువత చంద్రబాబు వెంట ఉన్నారు.. వీరంతా రాజమండ్రి వచ్చి ఒకసారి వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించడానికి రావాలనుకున్నారని తెలిపారు అచ్చెన్నాయుఆడు.. మరోవైపు.. న్యాయం తప్పనిసరిగా గెలుస్తుందని.. 400 పేజీలు రిమాండ్ రిపోర్టు కూడా ఏసీబీ కోర్టు మా లాయర్‌కు అందజేయనుంది. వాటి వివరాలు కూడా వెల్లడిస్తాం అన్నారు. చంద్రబాబు ధైర్యంగా పోరాట పటిమతో ఉన్నారు.. ఆయన సలహాలు సూచనలు మేరకే ముందుకు వెళ్తాం అని స్పష్టం చేశారు. చంద్రబాబు ఆరోగ్యం బాగుంది..

కానీ, భద్రతపై అనుమానాలు ఉన్నాయన్నారు. పరిసరాలు బాగోలేదు దోమలు విపరీతంగా ఉన్నాయి.. జైలు అధికారులు పూర్తిస్థాయిలో నిబంధన అమలు చేస్తున్నారు వారిపై కూడా నిఘా ఉన్నట్టు పేర్కొన్నారు. ఇక, యువ గళం పాదయాత్ర వచ్చేవారం నుండి ప్రారంభమవుతుంది.. గ్రామస్థాయిలో కూడా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సమాచారం ఇచ్చాం.. జనసేనతో కలిసి పనిచేయాలని తెలిపామన్నారు. కేవలం శునకానందం పొందడానికే చంద్రబాబు విచారణ అని దుయ్యబట్టారు అచ్చెన్నాయుడు.. చంద్రబాబుపై కేసు పెట్టడం నూటికి లక్ష శాతం కక్ష సాధింపు చర్యగా పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు 30 ఎంక్వయిరీలు వేశారు.. ఒకటి నిరూపించ గలిగారా? అని ప్రశ్నించారు. చంద్రబాబుకు ఏమైనా జరిగితే కర్త కర్మ క్రియ జగన్మోహన్ రెడ్డి అని తెలియజేస్తున్నాం అన్నారు. మరోవైపు.. సంక్రాంతికే కాదు.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉన్నాం అని ప్రకటించారు. దేశంలో ఏ సర్వే చూసినా తెలుగుదేశం పార్టీ వన్ సైడ్ గా గెలవబోతోంది.. రాష్ట్రంలో ప్రతి కార్యకర్త ఒక చంద్రబాబే.. లోకేష్ ఢిల్లీ వెళ్లి ఇక్కడ వాస్తవాన్ని నేషనల్ మీడియాకు చెప్పారని తెలిపారు టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు.

# బాబును బీసీలు నమ్మరు కాబట్టే పవన్‌ను తెచ్చుకున్నారు

అమరావతి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్): చంద్రబాబును బీసీలు నమ్మరు కాబట్టే పవన్ కల్యాణ్‌ను తెచ్చుకున్నారు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ.. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. అసైన్డ్ భూముల చట్టం ద్వారా పేదలకు భూమి పై హక్కు కల్గించింది.. బలహీన వర్గాలను అన్ని రకాలుగా మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. టీడీపీ పార్టీ బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన ఆయన.. అచ్చెన్నాయుడికి కనీస గౌరవం లేదు.. అధ్యక్ష పదవి ఇచ్చాడే కానీ ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు.. అచ్చెన్నాయుడు పనికి రాడనే పవన్ కల్యాణ్‌ను తెచ్చుకున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయకత్వానికి చీకటి రోజులు వచ్చాయంటూ జోస్యం చెప్పారు. బీసీల మీద ప్రేమ ఉందని చెప్పే టీడీపీ.. బీసీలకు సంబంధించిన అంశం చర్చకు వచ్చినప్పుడు సభలో లేరని విమర్శించారు.. ఎన్టీఆర్ పార్టీ పెట్టినపుడు టీడీపీ పార్టీలో బీసీలు ఉన్నారు.. చంద్రబాబు బీసీల కోసం ఒక పథకం పెడితే దాన్ని అమలు చేయించుకోవడానికి గతంలో అడుక్కోవాల్సిన పరిస్థితి అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో బీసీలను మోసం చేశారు.. జగన్ మోహన్ రెడ్డి బీసీలు సమాజానికి వెన్నుముక అని భావించారని తెలిపారు. ఇక, నిర్మాణాత్మకమైన సూచనలు చేయాల్సిన ప్రతిపక్షం సభకు రాకపోవడం దురదష్టకరం అన్నారు మంత్రి వేణు.. ప్రతిపక్షానికి బాధ్యత లేదు.. ప్రజలకు అవసరమైన అంశాల పై బాధ్యతగా మెలగాల్సిన ప్రతిపక్షం సభ నుంచి పారిపోయిందన్నారు. తప్పు చేసిన చంద్రబాబు జైలుకెళ్లాడు.. చంద్రబాబు అరెస్ట్ తో అశాంతిని సష్టించి లాభం పొందాలని చూసి ప్రతిపక్షం భంగపడిందన్నారు. ప్రజల తరపున పని చేస్తున్న ప్రభుత్వాలకు న్యాయస్థానాలు అండగా నిలుస్తాయి.. తప్పు చేసిన చంద్రబాబును న్యాయస్థానం జైలుకి పంపిందన్నారు. శాసన సభలో కీలక అంశాల పై చర్చ జరుగుతున్న సమయంలో సభ నుంచి టీడీపీ నేతలు వెళ్లిపోయారు.. ప్రశ్న వేసిన టీడీపీ నేతలు మేం జవాబు చెప్పే సమయంలో సభలో లేకుండా పోయారని మండిపడ్డారు మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దౌర్జన్యం.. నిలదీస్తే నిర్బంధం..: లోకేశ్




న్యూఢిల్లీ, అమరావతి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్): టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న టీడీపీ శ్రేణులపై ఉక్కుపాదం మోపుతున్నారని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. దిల్లీలో ఆయన మాట్లాడుతూ.. మహా నియంతలే మట్టిలో కలిసిపోయారు, మీరెంత? మీ అధికార మదం ఎంత? ఐటీ ఉద్యోగుల ర్యాలీని అడ్డుకునేందుకు రాష్ట్ర సరిహద్దులో యుద్ధ వాతావరణం సృష్టించారు. అంగన్వాడీ వర్కర్స్ తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరితే, మహిళలని కూడా చూడకుండా రాష్ట్ర వ్యాప్తంగా నిర్బంధం అమలు చేశారు. ప్రభుత్వ అరాచక విధానాలను ప్రశ్నిస్తే దౌర్జన్యం.. నిలదీస్తే నిర్బంధం. ప్రజా తిరుగుబాటుని అణచివేయాలని చూస్తే ఇంకా అధికమవుతుంది. మీ అరాచక పాలన అంతం కావడం ఖాయం. పోలీసులను అడ్డుపెట్టుకుని ఇంకెన్నాళ్లు ఈ అరాచక పాలన. వచ్చే ఎన్నికల్లో జగన్ దండుపాళ్యం గ్యాంగ్ చాప్టర్ క్లోజ్. ముందస్తు ఎన్నికలొస్తే మూడు నెలలు, షెడ్యూల్ ప్రకారం జరిగితే ఆరు నెలల్లో జగన్ ఇంటికి పోవడం ఖాయం'' అని లోకేశ్ అన్నారు.

## మానవసేవయే మాధవసేవ




కుప్పం, సెప్టెంబర్ 25, మనం న్యూస్ : మానవసేవే మాధవసేవ అని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జింక లక్ష్మీనారాయణ పేర్కొన్నారు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణమూర్తి ఆధ్వర్యంలో కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం ఘనంగా ఎన్ఎస్ఎస్ డే నిర్వహించారుఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ సామాజిక సేవ దృక్పథాన్ని కలిగి ఉండాలని సూచించారుముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావడానికి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కృషి చేయాలని తెలియజేశారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులందరూ రక్తదానం పట్ల అవగాహన కలిగి ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి వెనుకాడుకూడదని అన్నారు ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో చెట్లు నాటి నీరు పోశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గణేష్ శ్రీనివాసులు చిరంజీవి సాలమ్మ శశి కుమార్ మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అంత్యోదయ దివాస్ పండిట్ దీన్ దయాల్ జన్మదిన కార్యక్రమం




కుప్పం, సెప్టెంబర్ 25, మనం న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అంత్యోదయ దివాస్ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదిన పురస్కరించుకుని అంత్యోదయ దివాస్ కార్యక్రమాన్ని అర్థశాస్త్ర విభాగం తరపున నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ జింక లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత మరియు సమాజ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మరియు పథకాల గురించి విద్యార్థులకు తెలియజేశారు అలాగే వైస్ ప్రిన్సిపాల్ నారాయణమూర్తి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయులు చేసిన సేవలు గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు అదేవిధంగా బి ఏ డిపార్ట్మెంట్ అధినేత రంగయ్య మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు అర్థశాస్త్ర విభాగానికి చెందిన వినోది మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయులు లాంటి గొప్ప వ్యక్తులను మార్గదర్శకంగా తీసుకొని సమాజసేవలో తమ వంతు సేవ చేయాలని విద్యార్థులకు తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం శ్రీనివాసులు మరియు చరిత్ర విభాగం వెంకటాచలం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో తమిళనాడు వాసికి తీవ్ర గాయాలు



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 25, మనం న్యూస్: రోడ్డు ప్రమాదంలో తమిళనాడు వాసి తీవ్రంగా గాయపడ్డ సంఘటన సోమవారం మొలకలచెరువు మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. తమిళనాడు రాష్ట్రం కంచికి చెందిన దక్షిణామూర్తి కుమారుడు కార్తీక్ (26) ములకలచెరువు మండలంలోని ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న స్నేహితుని వద్దకు బైకులో బయల్దేరాడు. మార్గమధ్యంలోని బురకాయలకోట వద్ద ఆటో బైక్ ను ఢీకొనడంతో కార్తీక్ కాళ్లు, చేతులు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని 108 లో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. సమాచారం అందుకున్న కార్తీక్ కుటుంబీకులు మదనపల్లె ఆస్పత్రికి వచ్చి బాధితున్ని తమిళనాడుకు తీసుకెళ్లిపోయారు. కేసు దర్యాప్తులో ఉందని ములకలచెరువు ఎస్ఐ గాయత్రి తెలిపారు.

## భార్య కేసు పెట్టిందని ఆత్మహత్యాయత్నం



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 25, మనం న్యూస్ : భార్య కేసు పెట్టడంతో మనస్థాపం చెందిన భర్త విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన సోమవారం నిమనపల్లి మండలంలో చోటు చేసుకుంది. ఘటనపై బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు... మండలంలోని బండ్లపై గ్రామానికి చెందిన రమేష్ (26) భార్య పల్లవి అలిగి పుట్టింటికి వెళ్లిపోయింది. అక్కడి పోలీస్ స్టేషన్ కు చేరుకుని భర్త తనను అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని కేసు పెట్టింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. సరే ఎలాగైనా భార్య ను కాపురానికి తీసుకురావాలని కర్నాటక లోని పెద్దలపల్లె లోని అత్తగారి ఇంటికి వెళ్లాడు. అక్కడ అత్తామామలు భార్య కలిసి తీవ్రంగా కొట్టి గాయపరిచారు. ఇంటికి చేరుకున్న బాధితుడు, జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు బాధితున్ని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు వైద్యం అందించడంతో కోలుకుంటున్నాడు. నిమ్మనపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా శ్రీవారిరథోత్సవం

- భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు
- గోవిందనామస్మరణతో మారుమోగిన మాడవీధులు

తిరుమల,సెప్టెంబర్ 25, మనం న్యూస్: తిరుమలశ్రీవారిసాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన సోమవారం ఉదయం 6.55 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీ మలయప్ప స్వామి వారిరథోత్సవంఅంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి రథాన్ని లాగారు. బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి. అనాదికాలం నుండి రాజులకు రథసంచారం ప్రసిద్ధం. యుద్ధాలలో కూడా విరివిగా రథసంచారం జరిగినట్లు భారతాది గ్రంథాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడ ధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడు. ఇక ప్రసిద్ధ దేవాలయాలలో ఉత్సవవేళలో దేవుని ఉత్సవమూర్తిని రథంపై ఉంచి ఊరేగించే ఆచారం, ఆగమశాస్త్ర సిద్ధమై బహుళ ప్రచారంలో ఉంది. తిరుమలలోరథోత్సవంఅన్నివిధాలా ప్రసిద్ధమైంది. ''రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే'' అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులు అందరూ రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికీ ఉండే సంబంధాన్ని రథ రూపకల్పనతో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో – స్థూలశరీరం వేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది.

రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. భక్తులు రథాన్ని లాగుతారు, కానీ, అన్నమయ్య సకలజీవులలో అంతర్యామిగా ఉన్న పరమాత్మ తనరథాన్ని తానే లాగుతున్నాడని అనడం సముచితం. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్స్వామి, తిరుమల చిన్నజీయ ర్స్వామి, టిటీడీ చైర్మన్ భూమన కరుణాకర్రెడ్డి దంపతులు, ఈవో ఎవి.ధ ర్మారెడ్డి దంపతులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఢిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ప లువురు బోర్డు సభ్యులు, జెఈవోలు శ్రీమతి సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.







## నిమజ్జనాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం

- జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన



కర్నూలు, సెప్టెంబర్ 25,మనంన్యూస్ : గణేష్ నిమజ్జనాన్ని విజయవంతంగా, తేజోవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపు నుండి అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సజన పేర్కొన్నారు. సోమవారం గణేష్ నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా వినాయక ఘాట్ వద్ద ఏర్పాట్లను కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మునిసిపల్ కమీషనర్ భార్గవ్ తేజ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్ తర్వాత అంతే ప్రతిష్టాత్మకంగా కర్నూలు నగరంలో జరిగే వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా మున్సిపల్ కార్పొరేషన్, పోలీస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.. గత ఏడాది లాగే ఈ ఏడాది కూడా అంతే గౌరవంగా నిమజ్జన కార్యక్రమం జరుగుతుందన్నారు.. నిన్నటి వరకు నీటి ఎద్దడి వల్ల కొంత ఇబ్బంది కలుగుతుందేమో అని అనుకున్నామని, అయితే నిన్న కురిసిన వర్షాల కారణంగా టిబి డ్యామ్ ఇన్ఫ్లో పెరగడం వల్ల టిబి డ్యామ్ నుండి నీటిని విడుదల చేయడంతో నీటి ప్రవాహం సమస్య కూడా లేదన్నారు. కర్నూలు నగరంలో రేపు జరగనున్న గణేష్ నిమజ్జనంలో భాగంగా పాఠశాలలకు సెలవు ప్రకటించాలని డిఈఓ కి ఆదేశాలు జారీచేశామన్నారు. నిమజ్జనం జరిగే వినాయక ఘాట్ వద్ద విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు 3 ప్లాట్ ఫారంలు, 9 క్రేన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసిన తర్వాత వాటిని కొంత ముందుకు తీసుకొని వెళ్లేందుకు మోటర్ బోట్ ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. సాయంత్రం లోపు బ్యారికేడింగ్ పనులు పూర్తి చేయాలని , వాటిని పోలీస్ అధికారులు పరిశీలించిన తర్వాత లోటుపాట్లు ఉంటే వాటిని సరిచేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు.కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కర్నూలు నగరంలో ప్రతిష్టాత్మకంగా జరిగే గణేష్ నిమజ్జనానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింద న్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా భక్తులకు, విగ్రహాలను తీసుకుని వచ్చే బందాలకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వివిధ శాఖల అధికారులు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి ఏర్పాట్లను పూర్తి చేశారన్నారు. మరి ముఖ్యంగా వర్షాలు పడనందున, అటు సుంకేసుల డ్యామ్లో తక్కువ నీరు ఉన్న పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం తరపునండి జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ శాఖ అధికారులు కర్ణాటక ప్రభుత్వంతో, టిబి అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజల ప్రార్థనల వల్ల, దేవుడి కరుణతో అక్కడ వర్షాలు పడడం వల్ల ఇక్కడ సంతోషంగా నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకుం టామన్నారు. కర్నూలు నగరంలో జరిగే గణేష్ నిమజ్జనం కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి , ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట చర్యలు చేపట్టాలి

- పకడ్బందీగా విధులు నిర్వహించాలి.. ఒక టీం వర్క్గా పని చేయాలి
- విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి... ఎక్కడా కూడా చిన్న పాటి సంఘటన చేసుకోకూడదు
- నిమజ్జన ప్రాంతాల్లో అపశ్రుతులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోండి
- కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్



కర్నూలు, సెప్టెంబర్ 25 మనం న్యూస్ : కర్నూలు నగరంలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి. కష్ణకాంత్ అన్నారు.ఈ సంధర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయ పేరడ్ మైదానంలో బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఆదోనిలో గణేష్ నిమజ్జనం చాలా ప్రశాంతంగా ముగిసిందన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు అందరూ ఒక టీమ్ వర్క్గా పని చేశారన్నారు. అదే స్ఫూర్తి తో కర్నూలులో గణేష్ నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. ప్రతి సంవత్సరం గణేష్ విగ్రహాలు పెరుగుతూ వస్తున్నాయన్నారు. గట్టిగా పని చేయాలన్నారు. నిమజ్జనం ప్రాంతంలో పిల్లలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శోభాయాత్ర జరిగే రహదారులు, కూడళ్లు, నిమజ్జనం వేళ ఎలాంటి ఘటనలు లేకుండా నిఘా ఉంచాలన్నారు. ట్రాఫిక్ కు ఇబ్బందులు కల్గకుండా చర్యలు చేపట్టాలన్నారు. విధుల పట్ల ఎక్కడా కూడా అలసత్వం ప్రదర్శించ కూడదన్నారు. నిమజ్జన ఘాట్ దగ్గర విధులు నిర్వహించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. 24 గంటలు కష్టపడితే గణేష్ నిమజ్జనం ఏలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పూర్తవుతుందన్నారు. నిమజ్జనం పూర్తిగా ముగిసే వరకు విధులు కేటాయించిన స్థానాల్లోనే ఉండాలన్నారు. ఎక్కడైనా, ఏమైనా సమస్యలుంటే సత్వరమే స్పందించాలన్నారు. కర్నూలు ఒకటవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధికి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్, సిసియస్ డిఎస్పీ శ్రీనివాసులు ఇంచార్జ్గా ఉంటారు. కర్నూలు రెండవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధికి ఎస్సీ ఎస్టి సెల్ డిఎస్పీ యుగంధర్ బాబు ఇంచార్జ్గా ఉంటారు. కర్నూలు మూడవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధికి ఆదోని డిఎస్పీ శివనారాయణ స్వామి ఇంచార్జ్గా ఉంటారు. కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధికి ఆళ్ళగడ్డ డిఎస్పీ వెంకట్రామయ్య ఇంచార్జ్ గా ఉంటారు. రాజ్ విహార్ సెంటర్ లో పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్ ఇంచార్జ్గా ఉంటారు. గణేష్ నిమజ్జన వినాయక్ ఘాట్ దగ్గర ఎఆర్ అడిషనల్ ఎస్పీ నాగబాబు, నంద్యాల అడిషనల్ ఎస్పీ వెంకట్రాముడు, రెగార్డు డిఎస్పీ కష్ణమోహన్ ఉంటారు. ఈ శుక్రవారం( సెప్టెంబర్ 29) పోలీసులకు పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహిస్తామన్నారు. స్పౌష్, మెడికల్ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిగణన లోనికి తీసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. డిపిఓ కు సంబంధించి ఏమైనా సమస్యలు వాటిని కూడా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్, డిఎస్పీలు, సిఐలు, ఆర్ ఐలు , ఎస్సైలు , ఆర్ ఎస్సైలు, సివిల్, ఎఆర్, ఎపిఎస్పీ, స్పెషల్ పార్టీ , రెగార్డ్సు, కర్నూలుతో పాటు నంద్యాల, కడప, అన్నమయ్య జిల్లాల వారు ఉన్నారు.





## అంగళ్లు వీఆర్వోగా కాదర్ బాషా



కురబలకోట, సెప్టెంబర్ 25, మనం న్యూస్ : తంబళ్లపల్లి నియోజక వర్గంలోనే కాదు పడమటి మండలాల్లో కీలకమైన మండలంలోని అంగళ్లు గ్రామ వీఆర్వోగా ఎం. కాదర్ బాషానియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టినట్లు సోమవారం తెలిపారు. ఇతను గతంలో పుంగనూరు, మదనపల్లె మండలాల్లో పనిచేశారు. ప్రస్తుతం బి.కొత్తకోటలో పనిచేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. ప్రజల నుండి వచ్చే అర్జీలను, వివిధ ధరఖాస్తులను సత్వరం సిఫారసు చేస్తానని తెలిపారు. వివిధ సమస్యలపై వెంటనే స్పందిస్తా తెలిపారు.

## వైభవంగా గణనాథుని రథోత్సవం

- కనుల పండుగగా వరిసిద్దని వైభోగం
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు



కాణిపాకం, సెప్టెంబర్ 25, మనం న్యూస్: స్వయంభు కాణిపాక సిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి రథోత్సవం వైభవంగా జరిగింది ఈ ఉత్సవానికి దేవస్థానం వారు కాకర్ల వారి పల్లికి చెందిన ఎత్తి రాజుల నాయుడు కుమార్తె మీనా కుమారి కాణిపాకం చెందిన ఫోన్ చంద్రారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కుమారులు హరిప్రసాద్ రెడ్డి ఉభయదారులుగా వ్యవహరించారు స్వామివారి మూలవిరాట్ కు సాంప్రదాయబద్ధంగా అభిషేకం నిర్వహించారు మూల విగ్రహానికి పరిమళ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం భక్తులు స్వామివారి దర్శనం కల్పించారు ఉదయం సర్వాలంకార భూషితులైన సిద్ధిబుద్ధి సమేత వినాయక స్వామి వారి ఉత్సవమూర్తులను ఆలయ అన్వేటి మండపంలో ఉంచి విశేష సమర్పణ చేశారు మంగళ వాయిద్యాల మేళ జనుల మద్య సాంప్రదాయ బద్దంగా ఆలయం నుంచి ఉదయం తీసుకువచ్చి సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై అదిస్టింపజేశారు ఉదయం వచ్చిన అనంతరం స్వామివారి రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం మూడు గంటలకు రథోత్సవాన్ని ప్రారంభించారు ఇందులో భాగంగా అశ్వాలు వృషభలు సర్వ సైన్యాధిపతులు వెంట రాగా స్వామివారి రథంపై కానిపాక పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా భక్తులు రతంపై బొరుగులు మిరియాలు చల్లని నాణ్యాలు చల్లి ముక్కులు తీర్చుకున్నారు రథోత్సవాన్ని తిలకిచ్చేందుకు రాష్ట్రం కాకుండా పక్క రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు ఈ కార్యక్రమంలో చైర్మన్ మోహన్ రెడ్డి ఈవో వెంకటేష్ ఏఈఓలు ఎన్ ఆర్ కృష్ణారెడ్డి మాధవరెడ్డి ఉభయ దారులు పాల్గొన్నారు సందర్భంగా రథం ముందు భాగంలో సాంస్కృతిక కార్యక్రమాలు పలు విచిత్ర వేషధారణలో కీలుగుర్రాలు జానపద నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి

## విద్యార్థినిని హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 25, మనం న్యూస్ : డిగ్రీ విద్యార్థిని హర్షితను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు సోమవారం స్పందన కార్యక్రమంలో ఆర్డీవో మురళీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు సాయిహితేష్ మాట్లాడుతూ ప్రేమ పేరుతో నమ్మించి వెంట తీసుకెళ్లడమే కాకుండా హర్షితను హత్య చేసిన ఆమె ప్రియుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటన లు మరో మారు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రెడ్డి, కుసుమ, తేజ, ప్రియ, గిరిజ, గీత, షాజియ, అంజలి, పూజిత, పావని, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్ప

తిరుమల,సెప్టెంబర్ 25, మనం న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన సోమవారం రాత్రి అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవ జరిగింది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్లు వేద మంత్రాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రలుగా వర్ణి స్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియాలను నియమించే నియామకుడు. పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజు ర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వావాహనాదిరూ ఢుడై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలి దోషాలకు దూరంగా ఉండాలని, నామ సంకీర్తనాదులను ఆశ్రయించి తరించాలని ప్రబోధిస్తున్నాడు. కాగా, బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం ఉ దయం 6 నుండి 9 గంటల వరకు స్వామిపుష్కరిణిలో స్నపన తిరుమం జనం, చక్రస్నానం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకుధ్వ జావరోహణం జరుగనుంది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్స్వామి, తిరుమల చిన్నజీయర్స్వామి, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్రెడ్డి దంపతులు, ఈవో ఎవి.ధర్మారెడ్డి దంపతులు, రాజ్యసభ సభ్యులు వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఢిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, జెఈవోలు శ్రీమతి సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ ఇతర అధికారు లు పాల్గొన్నారు.








## శాస్త్రోక్తంగా శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం



తిరుపతి(టీటీడీ), సెప్టెంబరు 25, మనం న్యూస్: తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్నపన తిరుమంజనం జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 9.30 గంటల వరకు ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర ప్రతిష్ఠ చేయనున్నారు. యాత్రీకుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాది మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఆలయ ప్రధానార్చకులు ఎపి.శ్రీనివాస దీక్షితులు, ఏఈవో మునిక్రిష్ణారెడ్డి, సూపరింటెండెంట్ మోహన్రావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయరావు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వరసిద్ధి వినాయక స్వామి నిమజ్జనోత్సవం



శాంతిపురం, సెప్టెంబర్ 25, మనం న్యూస్: శాంతిపురంలోని పలు గ్రామాలలో గణనాథుని నిమర్జనం ఉత్సవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా రాళ్ళబూదుగూరులో వినాయక యూత్ ఆధ్వర్యంలో 10 వ వార్షికోత్సవం సందర్భంగా గణనాథుని కొలువు తీర్చడం జరిగింది. వినాయక చవితి నుండి నేటి వరకు స్వామి వారి పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమాలను, క్రీడల పోటీలను మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. చివరి రోజు స్వామివారి లడ్డును వేలంపాట ద్వారా రాళ్ళబూదుగూరు గ్రామానికి చెందిన ప్రేమ 39వేల రూపాయలకు వేలం పాడి స్వామి వారి లడ్డును దక్కించుకున్నారు. స్వామివారికి సంబంధించిన నాణ్యాన్ని అదే గ్రామానికి చెందిన ఎస్ మహేష్ బాబు పదివేల రూపాయలు వేలం పాడి దక్కించుకున్నారు. చివరి రోజు విశేష పూజలు చేసి గ్రామపురవీధులలో ఊరేగింపు చేసి డబ్బు వాయిద్యాలతో టపాకాయలు కాలుస్తూ స్వామి వారిని గ్రామంలోని కోనేరులో నిమజ్జనం చేశారు.

## వినాయకుని లడ్డూ రూ.40,116



తిరుపతి, సెప్టెంబర్ 25, మనం న్యూస్ : అన్నమయ్య నగర్ వినాయక విగ్రహం వద్ద ఉన్న 18 కేజీలు లడ్డును వేలంపాటలో 40116 రూపాయలకు పలుభాగం నవీన్ తీసుకున్నారు. సోమవారం స్థాని కసత్యనారాయణపురం సర్కిల్ అన్నమయ్య నగర్ వినాయక చవితి బ్రహ్మోత్సవాల సందర్భంగా వినాయకుని విగ్రహం ముందు ఉంచిన 18 కిలోల లడ్డు వేలంపాట జరిగింది. వేలంపాటి సందర్భంగా సా యి నగర్ కు చెందిన పనభాకం నవీన్ (ఆర్.ఎస్ -1 యూనియన్ మెంబర్). 40116, కి వేలం పాడారు.

# ఇంత మంచి కాలం ఎప్పుడైనా చూశారా?

- వరుణ దేవుడు కూడా జగన్ పార్టీనే
- కొండతూర్పు బ్రదర్స్ ఆనందరెడ్డి, రవీంద్ర రెడ్డి



కురబలకోట, సెప్టెంబరు 25, మనం న్యూస్ : మన రాష్ట్రంలో ఉన్న్ని సంక్షేమ పథకాలు దేశంలో ఏరాష్ట్రంలో నైనా ఉన్నాయా.. ఒక వేళ ఉంటే చెప్పాలని కొండతూర్పు బ్రదర్స్, మండలంలోని కనసానివారిపల్లె ఎంపీటీసి సభ్యులు ముదివేటి ఆనంద రెడ్డి, యువజన నాయకులు ముదివేటి రవీంద్రరెడ్డి సవాల్ విసిరారు. కురబలకోటలో వారు మాట్లాడుతూ సీఎం జగన్ పెద్ద మనసుతో సమాజంలోని ప్రతి వర్గానికి పిల్లలు మొదలుకుని పెద్దల వరకు మేలు జరిగేలా పథకాలు అమలు చేస్తున్నాడన్నారు. ఆయనలా ప్రజల కోసం పథకాలు అమలు చేస్తున్న సీఎం దేశంలో ఎక్కడా లేరన్నారు. ప్రతి కుటుంబానికి రూ. 3 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు కూడా వివిధ పథకాల ద్వారా అబ్ధిపొందిన వారు ప్రతి ఊరిలో వున్నారన్నారు. గతంలో ఏ సీఎం కూడా ఇలా ఉదారంగా పథకాలు ఇవ్వలేదన్నారు. గత చంద్ర బాబు పాలనలో తాగునీటి కోసం మహిళలు ఆఫీసుల వద్ద ఖాళీ బిందెలతో దర్నాలు, ఆందోళనలు చేసేవారన్నారు. రోడపై రాస్తారోకోలకు దిగేవారన్నారు. జగన్ పాలనలో ఇలాంటి నిరసనలు చూద్దామన్నా కన్పించవన్నారు. రైతు లైతే సాగు నీళ్ళు లేక బోరు బండ్లు కోసం బాబు పాలనలో అప్పులు చేసి పడిగాపులు కాసేవారన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవన్నారు. అప్పటి కష్టాలు తలచుకుంటే ఇప్పుడు కూడా కన్నీళ్లు వస్తాయన్నారు. వరుణ దేవుడు కూడా జగన్ కు అనుకూలంగా వున్నాడన్నారు. కాలం బాగుంది. కరువు కాటకాలు లేవు.. తాగు.. సాగు నీరు పుష్కలంగా ఉందన్నారు. బోరు బండ్లు చూద్దామన్నా పెద్దగా కన్పించడం లేదన్నారు. ట్యాంకర్లతో తాగు నీళ్ళు లాంటివి తోలడం కూడా లేవన్నారు. రైతులు, మహిళలు బాగున్నారన్నారు. ఇవన్నీ చూస్తుంటే దేవుడు కూడా జగన్ కు అండగా వున్నాడని చెప్పక తప్పదన్నారు. మంచి కాలం మరోవైపు సంక్షేమ పథకాలు ఇలానే కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో జగన్ ను మరోసారి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని కోరారు.

# విద్యార్థులకు జగనన్న విద్యా కానుక

- కిట్లను ఉచితంగా విద్యార్థులకు అందించారు
- తిరుపతి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి .మునికృష్ణ నాయుడు



తిరుపతి, సెప్టెంబర్ 25, మనం న్యూస్ : పట్నాల వీధి నగరపాలక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు జగనన్న కానుక కిట్లను తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మునికృష్ణ నాయుడు అందజేశారు. సోమవారం స్థానిక నగరపాలక ప్రాథమిక పాఠశాల పట్నాలు వీధి నందు తిరుపతి లయన్స్ క్లబ్బు అధ్యక్షులు బి. మునికృష్ణ నాయుడు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ పాఠశాల వార్డు కార్పొరేటర్ బసవ గీత విచ్చేసి సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నది అన్నారు. అందులో భాగంగా విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను ఉచితంగా విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈరోజు తిరుపతి లయన్స్ క్లబ్ ఈ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా విద్యా సామాగ్రి అందించడం చాలా సంతోషదాయకమన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి.ముని కృష్ణ నాయుడు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుతున్నది చాలా వరకు పేద విద్యార్థులేనని అందుకే లయన్స్ క్లబ్ తరపున ఉచితంగా విద్యాసామాగ్రి అందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు . తాను ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ తన వంతు బాధ్యతగా పేదవారికి తన వంతు సహాయ సహకారాలు అందించాలి అనే ఉద్దేశ్యంతో ఇంటర్నేషనల్ ఫ్రీ ఆర్గనైజేషన్ సంస్థ అయినటువంటి లయన్స్ క్లబ్లో సభ్యుడిగా చేరడం జరిగింది అన్నారు. పాఠశాల అనంతరం, సెలవు దినములలో సేవా కార్యక్రమాలు నిర్వహించుటకు తగిన ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని అందుకు అనుగుణంగా అవసరమున్న చోట డయాబెటిక్ ,క్యాన్సర్ పై అవగాహన, గుండె సంబంధిత వ్యాధులు, ఐస్కీనింగ్ లాంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా చేతుల మీదుగా విద్యార్థులకు విద్యాసామగ్రి అందించడం జరిగింది అన్నారు . ఈ కార్యక్రమానికి దాతలు రాజేంద్రప్రసాద్, ఎమ్మార్ రాజాలు ఉచితముగా విద్యా సామాగ్రి వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో బసవా బాలసుబ్రమణ్యం. క్లబ్ సెక్రటరీ ముబారక్ బాషా, ట్రెజరర్ వినోద్ వెంకటాచలం ,జిల్లా అదనపు కార్యదర్శి డాక్టర్ కె .రాజేంద్రప్రసాద్, ఎం ఆర్ రాజా, కస్పా పద్మనాభం, లోకేష్ బాబు, పాఠశాల ఉపాధ్యాయులు జయంతి, హేమమాధురి, కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు .

# అంగన్వాడీల ధర్నా.. రోడ్డెక్కిన అంగన్వాడీలు



కుప్పం, సెప్టెంబర్ 25, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ సంబంధించి కుప్పం పలమనేరు జాతీయ రహదారిలో అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు చలో విజయవాడ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసినారు రాకపోకలు నిలిచిపోయాయి ట్రాఫిక్ జామ్ అయింది పోలీసులతో అంగన్వాడీల వాగ్వివాదంకు దిగారూ ఆనంతరం పోలీసులు సద్దుపాటు చేసి ధర్నాను అంగన్వాడీలు విరమించారుఅనంతరం టిడిపి రిలేనిరాహారదీక్షకు అంగన్వాడీలు మద్దతుపలికారు చంద్రబాబు అక్రమ అరెస్ట్ అంటూ అంగన్వాడి ఉద్యోగుల నినాదాలుచేసినారు2024 ఎన్నికల్లో చంద్రబాబుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు అంగన్వాడీలుపేర్కొన్నారుకుప్పంలో చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజార్టీకి మేము సైతం అంటూ ముందుకు వచ్చి రిలే నిరాహారదీక్ష అంగన్వాడీలు సంఘీభావం తెలిపారుకుప్పంలో టిడిపి దీక్షకు మద్దతు ఇచ్చారని ఉన్నతాధికారులు వేధిస్తే ఉద్యోగాలకు రాజీనామా చేస్తామంటూ అంగన్వాడీ ఉద్యోగులు ప్రకటించారుఅంగన్వాడీ ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తే టిడిపి తరపున న్యాయపోరాటం చేస్తామంటూ మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు హామీ ఇచ్చారుకుప్పంలో టిడిపి రిలే నిరాహార దీక్షకు అంగన్వాడీ ఉద్యోగులు మద్దతించిన విషయాన్ని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణికి ఫోన్ ద్వారా నియోజకవర్గ ఇంచార్జి పి ఎస్ ముని రత్నం తెలియజేసినారూ.

## శ్రీవారి ఆలయ సిబ్బందికి వస్త్ర బహుమానం



తిరుమల, సెప్టెంబర్ 25, మనం న్యూస్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సేవలందిస్తున్న శ్రీవారి ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు, ఇతర సిబ్బంది, పోటు సిబ్బంది, వాహనం బేరర్లు, మేళం సిబ్బందికి సోమవారం రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఢిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలిసి వస్త్ర బహుమానం అందజేశారు. తిరుమల వైభవోత్సవ మండపంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి చేతులమీదుగా వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో సిబ్బందికి వస్త్ర బహుమానం అందిస్తున్నట్టు చెప్పారు. వారికి స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

## శ్వేతలో టీటీడీ డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు శిక్షణ



తిరుపతి(టీటీడీ), సెప్టెంబర్ 25, మనం న్యూస్: తిరుపతిలోని శ్వేత శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో టీటీడీ డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు సోమవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయస్థాయి శిక్షకులు ఎం.నాగరాజు మాట్లాడుతూ త్వరలో టీటీడీ కళాశాలలు కొన్ని అటానమస్ గా మారబోతున్నాయని, ఇందుకోసం అనుసరించాల్సిన విధానాలను తెలుసుకోవాలని చెప్పారు. అదేవిధంగా న్యాక్ గుర్తింపు కోసం మన బలాలు, బలహీనతలు, అవకాశాలు, ప్రతిబంధకాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన టీటీడీ విద్యా శాఖాధికారి డా. ఎం.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, కళాశాలలను మరింత ఉన్న తికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్వేత డైరెక్టర్ ఎ.ప్రశాంతి, విద్యాశాఖ సలహాదారు మోహన్ కుమార్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్స్ మహదేవమ్మ, నారాయణమ్మ,వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాల వారి సమీక్ష సమావేశంలో పాల్గొన్న కుప్పం జనసేన పార్టీ నాయకులు



శాంతిపురం, సెప్టెంబర్ 25, మనం న్యూస్ : తిరుపతిలో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా నియోజకవర్గాల వారి సమీక్షలో భాగంగా కుప్పం జనసేన నాయకులు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ను కలిసి కుప్పం ప్రాంతంలోని నిరుద్యోగం, హంద్రీనీవా మొదలగు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా నాగబాబు కుప్పం నియోజకవర్గంలో అత్యధిక జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు చేయించిన మొదటి ఐదు మంది జనసేన నాయకులను అభినందించారు. మరియు టిడిపి తో కలిసి ముందుకెళ్లాలని, టిడిపితో పొత్తు ఏర్పాటు చేయడంలో కుప్పం జనసైనికులు కీలక పాత్ర పోషించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శాంతిపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు కిషోర్, వామనమూర్తి, రామమూర్తి, మునెప్ప, హంసగిరి, పవన్, నవీన్ కుమార్, శ్రీకాంత్, రవి, హరికుమార్, నవీన్, ధనుష్, హరికృష్ణ, రవీంద్ర మొదలగు వారు పాల్గొన్నారు.

## బురద మయమైన పూరి గుడిసెలు, పాఠశాల



రామసముద్రం,సెప్టెంబర్ 25, మనం న్యూస్: రామసముద్రం మండలంలో ఆదివారం అర్ధ రాత్రి కురిసిన భారీ వర్షానికి రెండు పూరిగుడిసెలలోకి నీరు చేరడంతో ఇంటి సామాగ్రి తో వీధిన పడిన సంఘటన కేసి. పల్లి పంచాయతీ గుంతయంబాడీ గ్రామంలో చోటు చేసుకుంది. అలాగే ప్రభుత్వ పాఠశాలోకి వర్షపు నీరు చేరడంతో ఉపద్యాయులు, విద్యార్థులు తీవ్ర అవస్థలు పడ్డారు. గుంతయంబాడీ గ్రామానికి చెందిన సోమశేఖర్, సుభద్రమ్మలు రెండు కుటుంబాలు పూరి గుడిసెలో నివాసం ఉంటున్నారు. అయితే రాత్రి కురిసిన వర్షానికి ఎగువ ప్రాంతంలోని ఉన్న కొట్టకుంట నిండి మొరవ పోవడంతో కాలువలో నీరు పొంగి గ్రామంలోని లోతట్టు ప్రాంతానికి భారీగా వరద వచ్చింది. దీంతో అర్ధరాత్రి వరద నీరు నివాసం ఉన్న గుడిసెలలోకి చేరడంతో కుటుంబ సభ్యులు చిన్న పిల్లలతో సహా వర్షంలో నిద్రలు లేకుండా జాగరణ చేయాల్సి వచ్చింది. ఇంటి వస్తువులు పూర్తిగా తడిసి ముద్దకావడంతో కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. గ్రామస్తులు ఆ కుటుంబాల్లో ఉన్న ఇంటి వస్తువులను బయట కు తీసి వేరొక చోటికి మార్చు చేశారు. అంతేకాకుండ పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలోకి వరద నీరు చేరడంతో పాఠశాలలోకి వెళ్లేందుకు దారి లేకుండా పోయింది. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థుల ను పక్కనే ఉన్న ప్రవేట్ భవనంలో తరగతులు నిర్వహించారు. అధికారులు స్పందించి నిరాశ్రయులైన కుటుంబాలను. ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా పాత్రికేయుడి జన్మదిన వేడుకలు

రామసముద్రం, సెప్టెంబర్ 25, మనం న్యూస్: మండలంలోని ఆంధ్రజ్యోతి విలేకరి అన్సర్ భాష జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పాత్రికేయుల సమక్షంలో అత్యంత వేడుకగా నిర్వహించారు. అనంతరం సహచర పాత్రికేయులు మాట్లాడుతూ మా అందరి మనసుకు నచ్చిన మంచి మనసున్న అన్సర్ భాష జన్మదిన వేడుకలు నిర్వహించడం మాకు చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. వార్తలు సేకరించే బద్దతిలో తనకున్న శైలి వర్ణనాతీతం,ఇతరులను నొప్పించకుండా నిజాయితీ గా ఉండటం ఆయన ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో మండలంలోని పాత్రికేయులు, అభిమానులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తుప్పుపట్టిన ఇనుములాంటిది




భోపాల్, సెప్టెంబర్ 25 : మధ్యప్రదేశ్‌లో ఈ ఏడాది చివరలో జర గనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సోమవారం బీజేపీ జన ఆశీర్వా ద యాత్ర పేరుతో ప్రచారాన్ని నిర్వహించగా ముగింపు సభలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రతిపక్ష కాంగ్రె స్ పార్టీని విమర్శిస్తూ వారికి మళ్లీ అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అనారోగ్య రాష్ట్రంగా చేస్తారని ఆరోపించారు. బీజేపీ చలవే.. జన ఆశీర్వాద యాత్ర సందర్భంగా 'కార్యకర్తల మహాకుంభ్' పేరుతో నిర్వహించిన కార్యక్ర మంలో ప్రధాని నరేంద్ర మోడీ విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు. కార్యక్ర మంలో మొదట దీన్ దయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాలని చెబుతూ ఆయనకు నివాళులర్పించిన ప్రధాని.. అనంత రం కాంగ్రెస్ పార్టీని తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రధాని మాట్లాడు తూ.. ఈరోజు మధ్యప్రదేశ్ ఇంతగా అభివృద్ధి చెందిందంటే అది మొద టిసారి యుక్కా అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం వల్లనే సాధ్య మైందన్నారు. ఓటు వేసిన ప్రతి ఒక్కరు ఇంతటి అభివృద్ధిని చూడగలి గారంటే మీరంతా నిజంగా అదృష్టవంతులని అన్నారు. కాంగ్రెస్ ఈ రాష్ట్రాన్ని చాలా కాలం పరిపాలించింది కానీ ఇక్కడ ఏదీ అభివృద్ధి చేయలేకపోయిందని పైగా అవినీతిని పెంచి పోషించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని అన్నారు.

తుప్పుపట్టిన ఇనుము.. యావత్ భర్త దేశం కొత్త పార్లమెంట్ భవ న నిర్మాణాన్ని అభినందిస్తుంటే వారు మాత్రం వ్యతిరేకించారు. అలాగే వారు మొదట్లో యూపీఐ చెల్లింపులను డిజిటల్ పేమెంట్లను కూడా వ్యతిరేకించారు. కానీ అదే ఈ రోజు దేశంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వర్షంలో పెడితే పాడైపోయే తుప్పు పట్టిన ఇనుములాంటి పార్టీ అని అవినీతిలో కూరుకుపోయిన వంశపా రంపర్య పార్టీ అని అన్నారు. వచ్చే ఎన్నికలు చాలా కెలకమైనవని ఇక్కడి యువత బీజేపీ ప్రభుత్వ హయాంలో ఏంటో మార్పును చూశారు కాబట్టి జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని అన్నారు.

బిల్లును అడ్డుకోలేకపోయారు.. మీ తల్లిదండ్రులు, తాతలు కాంగ్రె స్ పాలనలో చాలా సమస్యలను ఎదుర్కొన్నారని మారు మాత్రం ఆ తప్పు చేయవద్దని అన్నారు. ఈరోజు రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ పార్ట్ ఉంది కాబట్టి మీకు ఎటువంటి ఇబ్బందులు రానివ్వమని అన్నారు. మీ కు మాటిచ్చినట్టుగానే పార్లమెంట్ సాక్షిగా మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం జరిగింది. దానికి ఆ కుయుక్తులు కూటమి కూడా ఆమోదించింది. వారి మనసు అంగీకరించకపోయినా ఈ చారిత్రాత్మక బిల్లును వారు ఆమోదించకుండా ఉండలేక పోయారని అన్నారు.

వాళ్లకు తెలియదు.. వారంతా బాగా డబ్బున్న కుటుంబాల్లో పుట్టి నవారు కాబట్టి వారికి పేదవాళ్ల కష్టాలు గురించి తెలియదు. అందుకే వారెప్పుడూ పేద వారిని పట్టించుకోలేదని అన్నారు. ఈ ఎన్నికల్లో మీకు ఇచిన హామీలకు మోడీ గ్యారెంటీ ఉంటారన్నారు. తరాలుగా కాంగ్రెస్ పార్టీ తుంగలోకి తొక్కిన అభివృద్ధిని నేను వెలుగులోకి తీసుకొచ్చానని అన్నారు.

## మధ్యప్రదేశ్ బిజెపి మూడో జాబితా..



మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు 39 మంది అభ్యర్థులతో బిజెపి అభ్యర్థుల జాబితా వెలువడింది. ఇందులో ముగ్గురు కేంద్ర మంత్రుల పేర్లు కూడా ఉన్నాయి. నరేంద్ర సింగ్ తోమర్, ప్రహ్లాద్ సింగ్ పటేల్, ఫగ్గాన్ సింగ్ కులాస్తేలకు టిక్కెట్లు కల్పించారు. ప్రధాని మోడీ భోపాల్లో బిజెపి కార్యకర్తల సమావేశంలో ప్రసంగించి వెళ్లిన తరువాత ఈ జాబితా వెలువడింది. కేంద్ర వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ దిమానీ నుంచి, ఫుడ్ ప్రాసిసింగ్ మంత్రి ప్రహ్లాద్ పటేల్ నార్సింగ్‌పూర్ నుంచి, గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి ఫగ్గాన్ సింగ్ నివాస్ స్థానం నుంచి బరిలోకి దిగుతారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేరు, ఆయన ఎక్కడి నుంచి పోటీ చేస్తారనేది బిజెపి ఇప్పటివరకూ ప్రకటించలేదు. ఈ ఏడాది చివరిలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి.



## 72 అడుగుల ఎత్తైన దీన్‌దయాళ్ విగ్రహావిష్కరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 : భారతీయ జనసంఘ్ సహ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న పార్కులో ఏర్పాటు చేసిన 72 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం మోడీ మాట్లాడారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ జీవితం అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. పేదలు, అట్టడుగు వర్గాల పట్ల కరుణతో సేవ చేయాలనే ఆయన సందేశం ప్రతిఒక్కరికీ మార్గదర్శనీయమన్నారు. రాజకీయాల్లో మహిళలకు సముచితమైన భాగస్వామ్యం లేకుండా సమ్మిళిత సమాజం, ప్రజాస్వామిక సమైక్యత గురించి మాట్లాడలేమన్నారు. పెద్ద లక్ష్యాలను పెట్టుకొని వాటి కోసం కృషి చేసేటప్పుడు, ప్రతిఒక్కరితో కలిసి ముందుకెళితే మన విజయాల స్థాయి కూడా పెరుగుతుందని మోడీ అన్నారు. వ్యక్తిగత విజయం కంటే ప్రజా విజయమే ఎల్లప్పుడూ గర్వించేలా చేస్తుందని తెలిపారు. ఈరోజు భారత్ తన కృషితో ఇమేజ్‌ను మార్చుకోవడంతో విదేశాల్లో సాధారణ భారతీయుడిని సైతం గౌరవంగా చూస్తున్నారన్నారు. చంద్రయాన్-3 విజయవంతమైన తర్వాత సామాన్య భారతీయుడిని ప్రపంచ దేశాల ప్రజలు అభినందిస్తున్నారన్నారు. జీ20 సదస్సు తర్వాత కూడా మన దేశాన్ని ప్రశంసిస్తున్న తీరు ప్రతి భారతీయుడి గౌరవాన్ని పెంచిందని మోదీ అన్నారు. దీన్ దయాళ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా తదితరులు పాల్గొన్నారు.

## తమిళ నాట తంబి దూరై

చెన్నై, సెప్టెంబర్ 25 : దేశ, తమిళనాడు రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఎన్డీఏ కూటమి నుంచి తాము వైదొలగుతున్నట్టు అన్నాడీఎంకే ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ సందర్భంగా అన్నాడీఎంకే నేతలు తమిళనాడు బీజేపీ నేతలపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా అన్నాడీఎంకే డిప్యూటీ కోఆర్డినేటర్ కేపీ మును స్వామి సోమవారం మీడియాతో మాట్లాడు తూ.. ఈరోజు నుంచి బీజేపీ, ఎన్డీయే కూటమితో అన్నాడీఎంకే తెగ తెంపులు చేసుకుంటోంది. సోమవారం జరిగిన పార్టీ సర్వ సభ్య సమావేశంలో ఈ మేరకు అన్నాడీఎంకే ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. బీజేపీ రాష్ట్ర నాయకత్వం మా పార్టీ నేతలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. గత ఏడాది కాలంగా మా పార్టీ జనరల్ సెక్రటరీ పళనిస్వామి, పార్టీ కేడర్‌పై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఇదే సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు మునుస్వామి. వచ్చే సార్వత్రిక ఎన్నికల కోసం తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అన్నాడీఎంకే కొత్త కూటమిని ఏర్పాటు చేసి ఎన్నికలకు వెళ్తుందని స్పష్టం చేశారు. ఇక, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే, బీజేపీ కలిసి పోటీ చేసిన విషయం తెలిసిం దే. ఈ ఎన్నికల్లో డీఎంకే భారీ మెజార్టీతో విజయం సాధించింది. అయితే, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై దివంగత ముఖ్య మంత్రి జయలలితను విమర్శించడంతో మొదలుపెట్టి ఆ పార్టీ హ యాంలో జరిగిన అవినీతి జాబితాను విడుదల చేస్తానని అనడం, అలాగే, దివంగత సీఎం అన్నాదురై పైనా వివా దాస్పద వ్యాఖ్యలు చేయడం అన్నాడీఎంకే నేతలకు అస్సలు మింగుడుపడలేదు. దీంతో ఆ పార్టీలో సీనియర్లంతా అన్నా మలై తీరుపై నిప్పులు చెరిగారు. ఇదే తరుణంలో మాజీ మంత్రి జయకుమార్ సైతం అన్నామలై తీరుపై ఇటీవల కాస్త ఘాటుగానే స్పందించడం, ఢిల్లీలో బీజేపీ నేతలను అన్నాడీ ఎంకే నేతలు కలవడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నా యి. కాగా, అన్నామలై తీరుపై బీజేపీ పెద్దలకు చెప్పినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, వారి ప్రోద్బలం లేకుం డా ఆయన అలా మాట్లాడి ఉండరని పళనిస్వామి భావిం చినట్టు కూడా ఇటీవల వార్తలు వచ్చాయి. దీంతో అన్నా డీఎంకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. మరోవైపు.. ఎన్డీయే కూటమి నుంచి అన్నాడీఎంకే బ యటకు రావడంతో ఆ పార్టీ నేతలు తమిళనాడులో సంబురాలు చేసుకున్నారు. పలు ప్రాంతాల్లో బాణాసంచా కాల్చి సంబురాలు జరుపు కుంటున్నారు. అన్నాడీఎంకే ప్రకటనపై తమిళనాడు బీజేపీ చీఫ్ కే. అన్నామలై స్పందించారు. ప్రస్తుతం తాను దుర్గ పూజలో ఉన్నానని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రాజకీ యాలు మాట్లాడదలచుకో లేదని స్పష్టం చేశారు. దీనిపై తర్వాత మాట్లాడుతానని తెలిపారు.


## రైలులో రాహుల్ హల్‌చల్

రాయ్‌పూర్ : దేశంలో ఈ ఏడాది చివరలో జరగబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. మరోవైపు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఫుల్ జోష్‌లో ఉన్నారు. దేశవ్యాప్తంగా ప్రజల్లోకి దూసుకెళ్తూ వినూత్నంగా ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సోమవారం ఛత్తీసఢ్‌లో కొద్ది సేపు రైలులో ప్రయాణం చేశారు. బిలాస్‌పూర్ నుంచి రాయ్‌పూర్ వరకూ ఆయన ఇంటర్సిటి ఎక్స్‌ప్రెస్‌లో ఇతర ప్రయాణికులు, ప్రత్యేకించి కాలేజీ విద్యార్థినులు, యువతతో మాట్లాడుతూ సాగారు. కొద్ది సేపు ఆయన అందరూ అమ్మాయిలతో కలిసి కూర్చుని మాట్లాడారు. వారితో కలిసి సెల్ఫోన్ ఫోటోలు దిగారు. త్వరలోనే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న దశలో ఇంతకు ముందు రైల్వే కూలీగా అవతారం ఎత్తిన రాహుల్ ఇప్పుడు ప్రయాణికుడు అయ్యారు. ఇప్పుడు రైలులో ఆయన పర్యటన సందర్భంగా వెంబడి ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి కుమారీ సెల్జా, పిసిసి అధ్యక్షులు దీపక్ బైజీ ఉన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తరచూ వందేభారత్ రైళ్లు, రైల్వేల మరింత ఆధునీకరణ అంటోందని, అయితే గత కొద్ది నెలల కాలంలోనే రాష్ట్రం మీదుగా వెళ్లే దాదాపు 2600 రైళ్లు రద్దు చేశారని కాంగ్రెస్ పార్టీ విమర్శిస్తోంది. ఈ వాదనను బలోపేతం చేస్తూ ఈ రైలులో ప్రయాణించిన రాహుల్ సగటు రైలు ప్రయాణికుల కష్టాల గురించి ఈ సందర్భంగా తెలుసుకున్నారు.

## అధికారంలోకి వస్తే కులగణన చేపడతాం

- కుల గణన వివరాల్లో గోప్యామెందుకు?
- 'ఆవాస్ న్యాయ సమ్మేళన్'లో రాహుల్ గాంధీ

బిలాస్‌పుర్, సెప్టెంబర్ 25 : తమ పార్టీ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. యూపీఏ హయాంలో నిర్వహించిన కుల గణన వివరాలను ఎందుకు విడుదల చేయడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పుర్ జిల్లాలో ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'ఆవాస్ న్యాయ సమ్మేళన్'లో పాల్గొన్న రాహుల్.. బీజేపీ ప్రభుత్వంపై విరుచుకపడ్డారు. తమ పార్టీ రీమోట్ కంట్రోల్‌ను నొక్కితే సంక్షేమ ఫలాలు నిరుపేదలకు చేరతాయన్న రాహుల్... అదే బీజేపీ రీమోట్ కంట్రోల్ నొక్కితే అదానీకి విమానాశ్రయాలు, పోర్టులు, కాంట్రాక్టులు వస్తాయని విమర్శించారు. ప్రభుత్వాన్ని కేబినెట్ క్యార్యదర్శులు, కార్యదర్శులే నడుపుతారని... ఎంపీలు, ఎమ్మెల్యేలు కాదని అన్నారు. కేంద్ర మంత్రిత్వ శాఖల్లోని 90 మంది కార్యదర్శుల్లో.. ముగ్గురు మాత్రమే ఉన్నారని పునరుద్ఘాటించారు. కేంద్ర బడ్జెట్‌లో ఐదు శాతాన్ని మాత్రమే వీరు నియంత్రిస్తున్నారన్న రాహుల్.. దేశంలో ఐదు శాతమే ఓబీసీలు ఉన్నారా అని ప్రశ్నించారు.



## ఖాకీ దుస్తుల్లో ఎవరొచ్చినా కరిచేలా శునకాలకు ట్రైనింగ్..

- తనిఖీల్లో పోలీసులకు భయానక అనుభవం



కొట్టాయం, సెప్టెంబర్ 25 : అనుమానిత డ్రగ్ డీలర్ ఇంట్లో ఆకస్మిక తనిఖీ చేపట్టిన పోలీసులపై ఒక్కసారిగా శునకాలు దాడి చేశాయి. ఖాకీ దుస్తులు ధరించిన వారిని గాయపరిచేలా వాటికి శిక్షణ ఇచ్చినట్లు తెలుసుకొని వారు కంగుతిన్నారు.

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్నారనే సమాచారంతో కేరళలోని కొట్టాయంలో ఓ వ్యక్తి ఇంట్లో ఆదివారం రాత్రి పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆ బృందంలో ఘటనా స్థలానికి సమీపంలోని పోలీసు స్టేషన్కు చెందిన సిబ్బంది కూడా ఉన్నారు. సోదాల నిమిత్తం ఇంట్లోకి వెళ్లిన వారిపైకి ఒక్క సారిగా శునకాలు దూసుకెళ్లాయి. 'అనుమానిత డ్రగ్ డీలర్ ఇంట్లో అన్ని కుక్కలు ఉంటాయని ఊహించలేదు. అవి హింసాత్మకంగా ప్రవర్తిస్తాయని అనుకోలేదు. దాంతో మేం సరిగా సోదాలు చేయలేకపోయాం' అని కొట్టాయం ఎస్పీ వెల్లడించారు. అలాగే అధికారులు కుక్కల దాడి నుంచి తమను తాము రక్షించుకునే సమయంలో.. నిందితులు చక్కా జారుకున్నారని తెలుస్తోంది. అదృష్టవశాత్తూ ఏ ఒక్క అధికారి కూడా గాయపడలేదని ఎస్పీ తెలిపారు. అలాగే ఘటనా స్థలం నుంచి 17 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అంతేగాకుండా నిందితుడి గురించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.

'ప్రాథమిక సమాచారం మేరకు.. నిందితుడు అద్దె ఇంట్లో ఉంటున్నాడు. అతడు ఒక డాగ్ ట్రైనర్గా చెలామణీ అవుతున్నాడు. ఖాకీ దుస్తులు ధరించిన వారిని కరిచేలా కుక్కలకు ట్రైనింగ్ ఇచ్చాడు. అంతకుముందు శునకాలను అదుపు చేయడం ఎలా..? వంటి విషయాల గురించి విశ్రాంత బీఎస్ఎఫ్ అధికారి వద్ద శిక్షణ పొందాడు. అయితే ప్రత్యేకంగా ఖాకీ దుస్తులు ధరించిన వారిని గాయపరచడం గురించి ప్రశ్నలు అడగడంతో అతడిని గెంటేశారు. కానీ ప్రస్తుతం ఉంటున్న ఇంట్లో డాగ్ ట్రైనర్గా అందరికీ పరిచయం కావడంతో.. ఆ ప్రాంతవాసులు అతడింట్లో తమ శునకాలను వదిలివెళ్లేవారు. అందుకోసం ఒక్కో శునకానికి రోజుకు వెయ్యి రూపాయల చొప్పున చెల్లిస్తున్నారు' అని ఎస్పీ తెలిపారు.

అలాగే ఘటన సమయంలో అతడి వద్ద 13 శునకాలు ఉన్నాయని, వాటిని యజమానులకు అప్పగించామని వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ డ్రగ్ రాకెట్ వెనుక ఎవరెవరు ఉన్నారో గుర్తించనున్నామని చెప్పారు.

## ఎన్డీయేలో తిరిగి చేరే ప్రసక్తే లేదు

బీహార్, సెప్టెంబర్ 25 : బీజేపీ నేతత్వంలోని ఎన్డీయేలో తమ పార్టీ తిరిగి చేరుతుందన్న ఊహాగానాలను జేడీయూ అధినేత, బీహార్ ముఖ్య మంత్రి నితీశ్ కుమార్ తోసిపుచ్చారు. ఎన్డీయేలో తిరిగి చేరతారనే మీడి యాలో ఊహాగాహాలను ఆయన కొట్టిపారేశారు. ఎన్డీయేలో తిరిగి చేరే ప్రసక్తే లేదు. ఎన్డీయే ఏడాది క్రితమే బంధం తెగిపోయిందని, ప్రతిపక్ష ఇండియా కూటమిని బలోపేతం చేయడమే తన ప్రధాన ధ్యేయమని నితీష్‌కుమార్ పేర్కొన్నారు. ఊహాగానాలపై విలేకరుల ప్రశ్నలకు నితీష్ కుమార్ స్పందిస్తూ.. ఏం చెత్త మాటలు అని అన్నారు. బీజేపీ వ్యతిరేక ఇండియా కూటమిలో కీలక వ్యక్తి అయిన జేడీయూ నాయకుడు నితీష్ కుమార్‌కు మంచి ప్రధాని అయ్యే అన్ని లక్షణాలు ఉన్నాయని పార్టీ సహ చరులు మాట్లాడడం పట్ల తన అసంతృప్తిని వ్యక్తి చేశారు. ఇలాంటి ప్రకట నలు చేయొద్దని తాను ఇప్పటికే తన పార్టీ సహచరులకు చెప్పానన్నారు. ఇండియా కూటమి ఐక్యతను బలోపేతం చేయడమే తన ఏకైక కోరిక అని నితీష్ పేర్కొన్నారు. తాను ఆ దిశలో మాత్రమే పనిచేస్తున్నానన్నారు. బీహార్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, సీనియర్ జేడీ(యు) నాయకుడు మహేశ్వర్ హాజరై మాట్లాడుతూ.. ఇండియా కూటమికి ప్రధాని అభ్యర్థిగా నితీష్ కుమార్ కంటే మరెవ్వరూ సమర్థులు కాదని అన్నారు. మంత్రివర్గ విస్తరణకు అవకాశంపై అడిగిన ప్రశ్నకు.. నితీష్ కుమార్ తన డిప్యూటీ తేజస్వి యాదవ్ కోర్టులో బంతిని ఉంచారు. మంత్రివర్గ విస్తరణ ఊహాగానాలపై తనను అడిగిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రశ్న ఉప ముఖ్యమంత్రిని అడగండి అంటూ మాట్లాడారు. జేడీయూ నేత నేతత్వంలోని రాష్ట్ర మంత్రివర్గంలో ప్రస్తుతం 28 మంది మంత్రులు ఉన్నారు. లాలూ యాదవ్‌కు చెందిన ఆర్జేడీ పార్టీకి చెందిన ఇద్దరు మంత్రులు రాజీనామా చేసినప్పటికీ సింహభాగం అనుభవిస్తున్నారు. ఇటీవల లోక్‌సభలో బీఎస్పీ శాసనసభ్యుడు డానిష్ అలీపై బీజేపీ ఎంపీ రమేష్ బిధూరి చేసిన అవమానకరమైన వ్యాఖ్యలపై నితీష్ కుమార్ మాట్లాడుతూ.. ఈ అంశాన్ని వదిలేయండి. మా ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తోంది అని అన్నారు.

## నేడు ప్రభుత్వ శాఖల్లో రోజ్‌గార్ మేళా

- 51 వేల మందికి నియామకపత్రాలు అందించనున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 : వివిధ ప్రభుత్వ శాఖల్లో కొత్తగా నియమితులైన ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దాదాపు 51,000 అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేయనున్నారు. దేశవ్యాప్తంగా 46చోట్ల 'రోజ్‌గార్ మేళా' నిర్వహించనున్నట్లు పీఎంవో తెలిపింది. సెప్టెంబర్ 26న రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో వర్చువల్ మీడియం (వీడియో కాన్ఫరెన్సింగ్) ద్వారా కొత్తగా నియమితులైన 51000 మంది ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోడీ అపాయింట్‌మెంట్ లెటర్లను కేటాయి స్తారు. కొత్త ఉద్యోగులు తపాలా శాఖ, ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెవిన్యూ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్, మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌తో సహా వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో చేరనున్నారు. ఉద్యోగులు కర్మయోగి పోర్టల్ ద్వారా శిక్షణ పొందగలరు. ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్న ప్రధానమంత్రి నిబద్ధతను నెరవేర్చే దిశగా ఈ ఉపాధి మేళా ఒక ముందడుగు అని పీఎంవో పేర్కొంది. ఇది మరింత ఉపాధి కల్పనలో ఉత్ప్రేరకంగా పని చేస్తుందని, యువతకు వారి సాధికారత, దేశాభివృద్ధిలో భాగ స్వామ్యం కోసం అర్థవంతమైన అవకాశాలను అందిస్తుందని భావిస్తున్నారు. కొత్తగా నియమితులైనవారు కర్మయోగి స్టార్ట్, కర్మయోగి పోర్టల్‌లోని ఆన్‌లైన్ మాడ్యూల్ ద్వారా శిక్షణ పొందే అవకాశాన్ని కూడా పొందనున్నారు. ఇక్కడ 'ఎనీవేర్ ఎనీ డివైస్' లెర్నింగ్ ఫార్మాట్‌లో 680 పైగా ఈ-లెర్నింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

## 5 రోజులే గడువు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 : రూ.2వేల కరెన్సీ నోట్లను మార్కెట్లో చలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు గత మే 19న ఆర్బీఐ ప్రకటించింది. కరెన్సీ నోట్లను మార్చుకోవడానికి గానీ, బ్యాంకుల్లో డిపాజిట్ చేయడానికి గానీ సెప్టెంబర్ 30 వరకు ఆర్బీఐ గడువు విధించింది. ఈ క్రమంలో ఆర్బీఐ విధించిన డెడ్‌లైన్ మరో ఐదు రోజుల్లో ముగియబోతోంది. ఈ క్రమంలోనే ఎవరైన తమ వద్ద ఇంకా రూ.2వేల నోట్లు ఉంటే మార్చుకుంటే బెటర్. కాగా, ఈ నోట్ల మార్చుకునేందుకు 5 రోజులే సమయం ఉండగా.. అందులో ఒకరోజు దేశంలోని పలు ప్రాంతాల్లోని బ్యాంకులకు సెలవు ఉంది. సెప్టెంబర్ 25 నుంచి 27 వరకూ (సోమవారం నుంచి బుధవారం) బ్యాంకులు యథావిధిగా పనిచేయనున్నాయి. ఇక 28వ తేదీన గురువారం నాడు బ్యాంకులకు సెలవు. అనంతరం 29, 30 తేదీల్లో బ్యాంకులు పనిచేస్తాయి. ఈ నాలుగు రోజుల్లోనే మీ వద్ద ఉన్న రూ.2వేల నోట్లను మార్చుకునేందుకు వీలు ఉంటుంది. అందుకని వినియోగదారులు బ్యాంకు పనివేళలను తెలుసుకొని 2వేల రూపాయల నోట్లతో వెళ్తే మంచిది. మరోవైపు పెద్ద నోట్ల మార్పిడికి పెట్టిన డెడ్‌లైన్‌ను ఆర్బీఐ పొడగించే అవకాశం ఉందని బ్యాంకింగ్ వర్గాలు చెబుతున్నాయి. సెప్టెంబరు చివర్లో సెలవుల నేపథ్యంలో రూ.2వేల నోట్లను మార్చుకునేందుకు ఇంకో రెండువారాల గడువు ఇచ్చే అవకావం ఉందని అంచాన వేస్తున్నారు. అయితే, ఈ విషయంలో ఆర్బీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. మే 19న రూ.2వేల నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు సెంట్రల్ బ్యాంక్ ప్రకటించింది. అయితే ఈ నోట్లను ఖాతాల్లో డిపాజిట్ చేయడానికి లేదా వాటిని బ్యాంకుల్లో మార్చుకోవడానికి సెప్టెంబర్ 30 వరకు ప్రజలకు సమయం ఇచ్చింది. దీంతో ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను ఇప్పటికే మార్చుకున్నారు. బ్యాంకుల నుండి అందిన డేటా ప్రకారం, సెప్టెంబరు 1 నాటికే రూ.3.32 లక్షల కోట్ల విలువైన రూ. 2,000 నోట్లు ఆర్‌బీఐ వద్దకు చేరాయి. దీంతో దేశంలో చలామణిలోకి పంపిన రూ.2వేల నోట్లలో 93 శాతం తిరిగి వచ్చేసినట్టు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలే వెల్లడించింది.

# బాల్య వివాహాలు నిర్వహించే వారికి చట్టపరమైన చర్యలు తప్పవు

- అక్టోబర్ 5 వ తేది నాటికి రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ సెంటర్‌ల నిర్మాణాలు పూర్తి కావాలి
- అక్టోబర్ 12 వ తేది నాటికి గ్రామ/వార్డు సచివాలయం భవన నిర్మాణాలు పూర్తి కావాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన



కర్నూలు, సెప్టెంబర్ 25, మనం న్యూస్ : బాల్య వివాహాలు నిర్వహించే వారికి చట్టపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ పేర్కొన్నారు. అక్టోబర్ 5 వ తేది నాటికి రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ సెంటర్ ల నిర్మాణాలు, అక్టోబర్ 12 వ తేది నాటికి గ్రామ/వార్డు సచివాలయం భవన నిర్మాణాలు పూర్తి చేసి సంబంధిత శాఖల అధికారులకు అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన అదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వివిధ ప్రభుత్వ అంశాలపై జిల్లా స్థాయి అధికారులు మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి అక్టోబర్ 5 వ తేది నాటికి రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ ల నిర్మాణాలు, అక్టోబర్ 12 వ తేది నాటికి గ్రామ/వార్డు సచివాలయం భవన నిర్మాణాలు పూర్తి చేసి సంబంధిత అధికారులకు అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సజన అదేశించారు. ముఖ్యంగా ఎమ్మిగనూరు, గొనేగండ్ల, ఆదోని మండలాల్లో తక్కువ పురోగతి సాధిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం లేదని, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల ఏఈ లను కలెక్టర్ అదేశించారు. ఇసుక, సిమెంట్, లేబర్ కొరత ఉంటే నా దష్టికి తీసుకొని రావాలని నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయకుండా ఇటువంటి కారణాలు మాత్రం చెప్పకూడదని పంచాయతీరాజ్ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్‌కి సంబంధించి ఆప్షన్ 3 కింద కాంట్రాక్టర్లు నిర్మిస్తున్న ఇళ్లకు సంబందించి సంబంధిత మండలాల కాంట్రాక్టర్ లతో మాట్లాడి ఆప్షన్ 3 కింద నిర్మిస్తున్న ఇళ్లల్లో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని మండలాల ఎంపిడిఒ, హౌసింగ్ ఏఈ లను అదేశించారు. అదే విధంగా పూర్తి కావాల్సిన ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి కౌతళం, వెల్దుర్తి మండలాలు ఇంకా 100 శాతం పూర్తి చేయలేదని, పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. గ్రౌండింగ్‌కి సంబంధించి జిల్లా మొత్తం పురోగతి సాధించారని ఒక హలహర్వి, చిప్పగిరి మండలాలు మాత్రం పురోగతి సాధించలేదని, గ్రౌండింగ్ శాతంలో పురోగతి సాధించకుంటే సంబంధిత మండలాల ఎంపీడీవోల మీద చర్యలు తప్పవని కలెక్టర్ పేర్కొన్నారు. బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి కంప్లిషన్ స్థాయి స్టేజ్ కన్వర్షన్ పనులలో పురోగతి సాధించడంలో ఆదోని, ఆలూరు, హలహర్వి మండలాలు వెనుకబడి ఉన్నాయని, పురోగతి సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఏఈ లను అదేశించారు. వారం రోజులకు గాను మండలాలలోని సచివాలయాల వారిగా 100 కి పైగా లక్ష్యాలు ఉన్నపటికీ కూడా కౌతలం మండలంలోని తొవి సచివాలయం, గొనెగండ్ల మండలంలోని కులుమల సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు జీరో పురోగతి నమోదు చేశారని, వారానికి ఒకటి కూడా చేయకుంటే ఎలా అని సంబంధిత సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ప్రశ్నించారు? ఇద్దరు ఇంజనీరింగ్ అసిస్టెంట్ల మీద తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. ఐసీడీఎస్‌కి సంబంధించి బాల్య వివాహాల నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా కొన్ని మార్పులను చేస్తూ జూన్ 14వ తేదిన జిఓఎంఎస్.నెం.31ను విడుదల చేయడం జరిగిందని, అందుకు గాను జిల్లా, డివిజన్, మండల , గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకోవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఒకవేళ బాల్య వివాహాలు జరిగినట్లయితే వివిధ సెక్షన్ ల ప్రకారం 2సం.లు జైలు శిక్షతో పాటు లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఇక్కడ ఇంకా బాల్య వివాహాలు జరుగుతునాయని ప్రజలకు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి వారిలో అవగాహన కల్పించి బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను అదేశించారు. శనివారం రోజున మండలాలలో నిర్వహించుకునే కో ఆర్డినేషన్ సమావేశాలలో బాల్యవివాహాల అంశం మీద సమావేశం పెట్టుకోని ఏ విధంగా నిర్మూలించొచ్చు అనే దానిమీద ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. అదే విధంగా బుధవారం స్పెషల్ ఆఫీసర్‌లు మండలాలను తనిఖీ చేయుటకు వెళ్ళినపుడు బాల్య వివాహాల మీద అవగాహన సదస్సులను ఏర్పాటు చేసుకొని అందుకు సంబంధించిన ఫోటోలు కూడా గ్రూప్ లో పోస్ట్ చేయాలని అన్నారు. స్పందనకు వచ్చే ప్రజలకు వారి సమస్య పరిష్కారం అయిన వారికి ఎండార్స్మెంట్ ఇచ్చి అక్నాలెడ్జిమెంట్ మండల స్థాయి అధికారులు తీసుకోవడం లేదని, అందుకుగాను మండల స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశిస్తూ ప్రతి అర్జీకి తప్పనిసరిగా ఎండార్స్మెంట్ ఇచ్చి 100 శాతం అక్నాలెడ్జిమెంట్ తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సిపిఓ ను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ పూర్తి చేసిన రోవర్లను గ్రౌండ్ ట్రూతింగ్ కి పంపించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎడి సర్వేయర్ ని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. కోడుమూరు, ఓర్వకల్, కర్నూల్ రూరల్, గూడూరు, వెల్దుర్తి, సి.బెలగల్, పెద్ద కడుబూరు మండలాలలో భూ హక్కు పత్రాలు పంపిణీ కి సంబంధించిన ఈ కెవైసి ప్రక్రియ ఈరోజు లోపు పూర్తి చేయాలని సంబంధిత మండలాల తహసీల్దార్ లను అదేశించారు. సెప్టెంబర్ 25 నాటికి పెండింగ్ లో ఉన్న భూ హక్కు పత్రాలు పంపిణీ చేయాలని చెప్పినప్పటికీ కూడా ఇంకా 24 శాతం పెండింగ్ ఉందని అందులో ముఖ్యంగా ఓర్వకలు మండలంలో ఎక్కువగా ఉన్నాయని రేపటి లోపు పూర్తి చేయాలని ఓర్వకల్లు మండల తహసిల్దార్‌ను అదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్‌కి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను ఆదోని, కౌతలం, మంత్రాలయం, కల్లూరు, కోడుమూరు మండలాలు చేరుకోవడం లేదని పేర్కొన్నారు. ఎల్ పి ఎం జనరేషన్ కి సంబంధించి నిర్దేశించిన రోజులలో పూర్తి చేయడం లేదని, నిర్దేశించిన రోజులలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ కి సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ లో పెండింగ్ లో ఉన్న ఫార్మర్ అథెంటికేషన్ సెప్టెంబర్ 30 వ తేది నాటికి పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన రావు, సిపిఓ అప్పలకొండ, ఇంచార్జి హౌసింగ్ పిడి సిద్ధలింగమూర్తి, పంచాయతీరాజ్ ఎస్ ఈ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఉత్సవాల దృష్ట్యా మెడికల్ క్యాంపులు, అంబులెన్స్‌లు

- జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన

కర్నూలు, సెప్టెంబర్ 25, మనం న్యూస్ : వినాయక నిమజ్జన ఉత్సవాల దృష్ట్యా ముఖ్య ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు, 108 అంబులెన్స్ వాహనాలు, అగ్నిమాపక వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినాయక నిమజ్జన ఉత్సవాల దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వినాయక ఘాట్ వద్ద మూడు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు..అదే విధంగా పూలబజార్, పెద్ద మార్కెట్ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ్ మండపం, రాజ్ విహార్ సర్కిల్, బళ్లారి చౌరస్తా, చెన్నమ్మ సర్కిల్ కల్లూరు, ఆర్ ఎస్ రోడ్, ఫైవ్ రోడ్ సర్కిల్, బిర్లా గేట్, కలెక్టరేట్ వద్ద కూడా మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెద్ద మార్కెట్ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ్ మండపం, ఓల్డ్ కంట్రోల్ రూమ్, రాజ్ విహార్ సర్కిల్, సి క్యాంప్ సర్కిల్, బళ్లారి చౌరస్తా, ఆర్ఎస్ రోడ్ ఫైవ్ రోడ్ సర్కిల్, గాయత్రి ఎస్టేట్, వినాయక ఘాట్ వద్ద 108 అంబులెన్స్ వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.. అలాగే వినాయక ఘాట్, రాజ్ విహార్ సెంటర్, ఓల్డ్ బస్టాండ్ మార్కెట్, స్టాంటన్ పురం వద్ద వద్ద అగ్నిమాపక వాహనాలతో పాటు సంబంధిత పరికరాలను, రెస్క్యూ టీంను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.. అవసరమైన పరిస్థితుల్లో ఈ సౌకర్యాలను వినియోగించుకోవాల్సిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..

## "జగనన్నకు చెబుదాం- స్పందన" కార్యక్రమంలో కొన్ని వినతులు



కర్నూలు సెప్టెంబర్ 25, మనం న్యూస్ : జొన్నగిరి మండలం తుగ్గలి గ్రామ నివాసి కె. ఆదినారాయణ రెడ్డి, నాకు సర్వే నెంబర్ 39 4/1,లో 20 సెంట్లు పట్టా భూమి కలదు. పొరపాటున ఆన్ లైన్ లో అసైన్డ్ భూమిగా నమోదు చేశారు. అలా కాకుండ పట్టా భూమి గా మార్పించాలని కోరుతూ అర్జి సమర్పించారు.కర్నూలు మండలం గొందిపర్ల గ్రామ ప్రజలు నాగరాజు, తిమ్మారెడ్డి, మోహిద్దీన్, రాముడు తదితరులు వ్రాసుకున్న విన్నపం కర్నూలు ఆర్టీసీ డిపో వారు కర్నూలు నుండి గొందిపర్ల, పూల తోట గ్రామాలకు బస్ సర్వీస్ నడుపుచున్నారు. అయితే గొందిపర్ల నుండి పూల తోట గ్రామానికి వెళ్లే బస్సులను ఇందిరమ్మనగర్,సుందరయ్య నగర్‌లలో దాదాపు 800 జనాభా గలరు కావున ఈ గ్రామాల గుండ బస్సును నడపాలని కోరుతూ అర్జీ సమర్పించారు.కోడుమూరు మండల కేంద్ర నివాసి బి.శ్రీనివాసులు వ్రాసుకున్న విన్నపం నాకు గోనెగండ్ల మండలం ఎస్ లింగం దిన్నె గ్రామ పొలిమేరలో సర్వే నెంబర్ 152/1ఎలో ఒక్క ఎకర 46 సెంట్ల భూమి కలదు. ఈ భూమిని రికార్డుల యందు ఒక్క ఎకరా 29 సెంట్లు మాత్రమే నమోదయి ఉన్నది అలా కాకుండా మిగులు భూమిని కూడా రికార్డులో నమోదు చేయించాలని కోరుతూ అర్జి సమర్పించారు.క్రిష్ణగిరి మండలం గుండాలపాడు గ్రామ నివాసి ఇ.పాపన్న గౌడ్ నాకు సర్వే నెంబర్ 397/బి లో 2 ఎకరాల 47 సెంట్ల భూమి కలదు, మా భూమి పై నుండి హెవీ కరెంట్ లైన్స్ వెళ్లేందుకుగాను మా పొలములో పెద్ద లైన్స్ కరెంట్ పోల్స్ ఏర్పాటు చేసుకోవడానికి నష్టపరిహారం 80 వేల రూపాయలు చెల్లిస్తాం అంటున్నారు. మా పొలాలు రెండు కార్లు పంట పండే పొలాలు కావున ఈ నష్టపరిహారం మాకు సరిపోదు ఇంకా ఎక్కువ నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జి సమర్పించారు.

## జగనన్నకు చెబుదాం, స్పందన సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు, సెప్టెంబరు, 25 : మనం న్యూస్ : జగనన్నకు చెబుదాం, స్పందన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. సమస్యలను నాణ్యతతో పరిష్కరిస్తూ, పరిష్కారానికి సంబంధించి అర్జీ దారునికి పంపించే ఎండార్స్మెంట్ స్పష్టంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిఆర్ఓ కె.మధుసూదన్ రావు, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నాగప్రసన్న లక్ష్మి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గోశాలకు సీలింగ్ ఫ్యాన్లు విరాళం



మహానంది, సెప్టెంబర్ 25, మనం న్యూస్ : మహానంది పుణ్యక్షేత్రంలోని గోశాలకు 21 సీలింగ్ ఫ్యాన్లు విరాళంగా వచ్చినట్లు సూప రైడెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం అబిలంకు చెందినరంగా రావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వీటిని అందజేసినట్లు తెలి పారు. వీటి విలువ సుమారు 58 వేలు వుంటుందని తెలిపారు. వేద పండితులు శాంతారాం బాట్ ఆధ్వర్యంలో ఆశీర్వదించి స్వామివార్ల ప్రసాదాలను అందజేశారు. గోశాల నిర్వాహకులు శరబయ్యవున్నారు.

## మంత్రాలయం చరిత్రలోనే కురువలకు ప్రభుత్వం పెద్దపీట



కౌతాళం సెప్టెంబర్ 25, (మనం న్యూస్) : మంత్రాలయంలోని యోజకవర్గంలో దాదాపు 13 మందికి సర్పంచ్ పదవులు మరియు 6 మంది ఎంపీటీసీ సభ్యులుగా, 1 ఎంపీపీ, 1 వైస్ ఎంపీపీ,1 స్టేటులో నామిటెడ్ పదవులు ఇచ్చింది వైస్సార్సీపీ ప్రభుత్వము మన ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అని గర్వాంగా చెప్తాం టీడీపీ పార్టీ చరిత్రలో కురువలకు అన్యాయం జరిగింది తప్పా న్యాయం జరగలే దు.తిక్కారెడ్డి అప్పద్దాలు మాటలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అని కరువ సంఘం నాయకులు కురువ శివరాం చెప్పారు,అబద్దాలు చెప్పడం మోసాలు చేయడం తిక్కరెడ్డికి పుట్టుకతో వచ్చింది, గత మీ టీ డీపీ ప్రభుత్వంలో మంత్రాలయం తాలూకాలో కురువలకు ఎన్ని సర్పంచ్ పదవులు,ఎన్ని ఎంపీటీసీ పదవులు ఇచ్చారు,ఎన్ని నామినేటెడ్ పదవులు ఇచ్చారని సభముకంగా చెప్పే దమ్ము ధైర్యం మీకు ఉందా అని ప్ర శ్నించారు, మీ గత ప్రభుత్వంలో కురువలను చిన్నచూపు చూసింది మీరు మీ ప్రభుత్వం కాదా,దయచేసి తమరు వాస్తవం మాట్లాడం నేర్చుకోండి. మా కురువలకు నిజంగా నిజాయితీగా న్యాయం చేసింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అని గర్వాంగా మా మంత్రాలయం కురువ సోదరలందరు చెప్పుకుంటాం. మేము చెప్పింది ఒక మంత్రాలయం తాలూకాలో కురువలకు పెద్దపీఠం వేసింది ఒక్కటే ,ఇంకా రాష్ట్రంలోనే కురువలకు పెద్దపీఠం వేసింది వైస్సార్సీపీ ప్రభుత్వము మాత్రమే. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగ ఇద్దరిని శాశనసభ్యులుగా, ఒకరిని రాష్ట్ర మంత్రిగా ,ఒకరిని పార్లమెంట్ సభ్యులుగా కురువలను చట్ట సభల్లో పంపించింది వైస్సార్సీపీ ప్రభుత్వమే అని గర్వాంగా కురువ సోదరులందరు చెప్పు కుంటాం. మీరు కురువలకు టీడీపీ తోనే అభివద్ధి అనడం మాకు అ యితే హాస్యాస్పదంగా ఉంది.మా కురువలు అందరూ ఎప్పటికి న్యాయం చేసినవారి వెంట ఉంటాం తప్పా మీలాగా అబద్దాలు చెప్పడం వారి వెనుక అస్సలురాము అని కురువ సంఘం నాయకులు శివరాం చెప్పారు.

# వైసీపీ నాయకుల భూ కబ్జా

- అమాయక రైతులే ఆ వైకాపా నాయకులకు టార్గెట్
- స్పందనలో వైకాపా నాయకులు భూకబ్జా చేశారని రైతు ఫిర్యాదు
- న్యూస్ కవరేజ్ కి వెళ్ళిన విలేకరులపై దాడి కులం పేరుతో దూషణ
- పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసిన విలేకరులు



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 25 (మనం న్యూస్): నందికొట్కూరు మండల పరిధిలోని వైకాపా నేతల భూకబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది అమాయక రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి సొంత పొలాలని కబ్జా చేస్తూ అక్రమార్జనులకు పాల్పడుతున్నారు. తమ పొలాలను సాగు చేసుకునేందుకు వెళ్లిన రైతులపై దౌర్జన్యాలకు దాడులకు పాల్పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు ఇదే విషయాన్ని బాధిత రైతు స్పందన కార్యక్రమంలో తాసిల్దార్ కు మరో పెట్టగా పరిశీలించి న్యాయం చేస్తామని తాసిల్దార్ హామీ ఇచ్చారు ఇదే విషయంపై నందికొట్కూరు విలేకరులు బాధిత రైతు విలేకరుల ఎదుట మొరపెట్టుకుంటే న్యూస్ కవరేజ్‌కు వెళ్లిన విలేకరుల సైతం విలేకరులను లెక్కచేయకుండా ఆ వైసీపీ నాయకుడు దాడికి పాల్పడిన సంఘటన సోమవారం నందికొట్కూరు మండలం మల్యాల గ్రామంలో చోటుచేసుకుంది. నందికొట్కూరు మండల పరిధిలోని శాతనుకోట గ్రామానికి చెందిన రైతు లక్కం రామ లచ్చమ్మకు మల్యాల గ్రామం పొలిమేరలో సర్వేనెంబర్ 172లో నాలుగు ఎకరాల పొలం ఉంది ఆ పొలాన్ని 1992లో పట్టాను అప్పటి తాసిల్దార్ మంజూరు చేశారు సోమవారం రోజు రామ లచ్చమ్మకు మారుడు లక్కం లక్ష్మీనారాయణ ఆ పొలాన్ని సాగు చేసుకునేందుకు వెళ్లగా అప్పటికే మల్యాల గ్రామానికి చెందిన వైకాపా నేత జంగాల కుమారి శ్రీనివాసులు కబ్జా చేసి దౌర్జన్యంగా బౌండరీ హద్దులు ఏర్పాటు కొరకు జెసిబి తో పనులను చేపట్టారు మా పొలంలో మీరు ఏ విధంగా జెసిబితో పనులు చేపడుతున్నారని శాతనకోట గ్రామానికి చెందిన పొలం యజమాని లక్ష్మీనారాయణ పనులను అడ్డుకున్నారు ఈ సమయంలో నందికొట్కూరు పాత్రికేయులు వార్త కవరేజ్ కొరకు పొలం వద్దకు వెళ్ళగా జంగాల శ్రీనివాసులు మరియు గ్రామ సర్పంచ్ భర్త ఎల్లనాయుడు విలేకరులపై దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడారు న్యూస్ కవరేజ్ కొరకు వచ్చిన పాత్రికేయులపై అనవసరంగా దాడికి పాల్పడి దుర్భాషలాడటం కరెక్ట్ కాదని ఎంత చెప్పినా వినకుండా విలేకరులని కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారు పాత్రికేయులపై దుర్భాషలాడి దాడికి పాల్పడిన జంగాల కుమారి శ్రీను వాసులపై కేసు నమోదు చేయాలని నందికొట్కూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు మల్యాల గ్రామంలో వైకాపా నేతలు అభం శుభం0 ఎరగని పార్టీ నేతలు పేరు చెప్పుకొని గ్రామ నేతలు అక్రమాలకు పాల్పడుతూ వైకాపా నేతలకు చెడ్డ పేరు తీసుకు వస్తున్నారని గ్రామ ప్రజలు వైకాపా నాయకులు ఇలాంటి నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రేణిగుంటలో ఆటోమోటివ్ అత్యాధునిక సర్వీసు కేంద్రం

కర్నూలు, సెప్టెంబరు, 25 మనం న్యూస్ : ఒక ఎకరం విస్తీర్ణంలో కేంద్రం, ఇందులో అత్యాధునిక పరికరాలతో కూడిన 8 అధునాతన సర్వీసు బేలు తిరుపతి జిల్లాలో అత్యంత పెద్దదైన వాణిజ్య వాహనాల వర్క్ షాప్ ఇదే ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఎంపీఎల్) ఆంధ్రప్రదేశ్‌లోని రేణిగుంటలో తన అత్యాధునిక సర్వీసు కేంద్రాన్ని ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్ సహా ఆరు రాష్ట్రాలలో విస్తరించిన 104 సర్వీస్ టచ్ పాయింట్ల విస్తతమైన నెట్ వర్క్‌తో అశోక్ లేలాండ్ సంస్థకు సంబంధించిన అతి పెద్ద డీలర్లలో ఆటోమోటివ్ ఒకటి. ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ఈ ప్రాంతంలోని వినియోగదారులకు అసాధారణ రీచ్, సేవలను అందించడంలో తన నిబద్ధతను కొనసాగిస్తోంది. వ్యూహాత్మ కంగా 716 జాతీయరహదారిపై ఏర్పాటు చేసిన ఈ కేంద్రం అన్ని దక్షిణాది రాష్ట్రాలను కలిపే కీలకమైన జంక్షన్‌గా పని చేస్తుంది. తిరుపతి, దాని పరిసర ప్రాంతాలలో వివిధ వాహన విభాగాలు, ముఖ్యంగా టిప్పర్లు, ట్రావెల్ బస్సులు, ఐసివి గూడ్స్ వాహనాలు బాగా పెరిగాయి. వాటికి సంబంధించిన కస్టమర్ అవసరాల రీత్యా ఈ వర్క్ షాప్‌ను స్థాపించారు. నిర్వహణ సేవలు, 24ఐ7 బ్రేక్ డౌన్ అసిస్టెన్స్, యాడ్ బ్లూ లభ్యతను అందిస్తుంది. "కోయి మంజిల్ దూర్ నహీ" అనే నినాదానికి హామీ ఇవ్వడం ద్వారా కస్టమర్లను సంతోషంగా ఉంచడం, ఆత్మవిశ్వాసం ఇవ్వడం ఈ సర్వీసు సెంటర్ యొక్క అంతిమ నినాదం. ఈ సందర్భంగా ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చరర్స్ ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్ శ్రీ రాజీవ్ సంఘ్వి మాట్లాడుతూ,"రేణిగుంటలో నూ తన అత్యాధు నిక అశోక్ లేలాండ్ సర్వీసు కేంద్రాన్ని ఈ రోజు ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఇది ఈ ప్రాంతంలో అతిపెద్ద వాణిజ్య వాహ నాల వర్క్‌షాప్. అశోక్ లేలాండ్ యొక్క బెస్ట్-ఇన్-క్లాస్ ఉత్పత్తులతో పాటు కస్టమర్ల అవసరాలపై మా అవగాహనతో మా కస్టమర్లకు అత్యుత్త మ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి మేము ప్రయత్నిస్తాము" అని చెప్పారు. సుమారు ఒక ఎకరం విస్తీర్ణంలో ఉన్న ఈ కేంద్రంలో అ త్యాధునిక పరికరాలతో కూడిన 8 అత్యాధునిక సర్వీసు బేలు ఉన్నాయి. తిరుపతి జిల్లాలోనే అతిపెద్ద వాణిజ్య వాహనాల వర్క్‌షాప్‌గా ఇది గుర్తింపు పొందింది.

## జిల్లా చెస్ విజేత ఇంటర్నేషనల్

- ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థి ఉద్ధవ్



కర్నూల్, స్పోర్ట్స్ న్యూస్, సెప్టెంబరు, 25 : మనం న్యూస్: ఆదివారం కర్నూలు పట్టణంలో కర్నూలు జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ ర్యాంకింగ్ పోటీలలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు చెందిన ఉద్భవ్ 14 ఏళ్లలోపు బాలుర విభాగంలో అత్యంత క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా విజేతగా నిలిచాడు. నంద్యాల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి చెస్ ర్యాంకింగ్ పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించినట్టు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జస్మీత్ షేకాన్ విద్యార్థిని అభినందిస్తూ తమ విద్యాసంస్థ చదువుతో పాటు క్రీడలపై, సాంస్కృతిక కార్యక్రమాలపై ప్రత్యేక దష్టి పెడుతున్నట్టు తెలియజేశారు. తమ స్కూల్లోని విద్యార్థులను అన్ని రంగాల్లో విజేతగా నిలిచేలా కషి చేస్తున్నామని తెలిపారు.

## నారాయణ పాఠశాలలో జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం




కర్నూలు, సెప్టెంబర్ 25. మనం న్యూస్ : జాతీయ తల్లిదండ్రుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక మాధవ నగర్‌లోని నారాయణ పాఠశాలలో గ్రాండ్ పేరెంట్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ ఏజీఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిన్నారులు తాతయ్య అమ్మమ్మ వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,భారత దేశ సంస్తతి సంప్రదాయాల ప్రతికకు తాతలు, ముత్తాతలు ఆదర్శమన్నారు. గ్రాండ్ పేరెంట్ డే సందర్భంగా నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు భాహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ దుర్గాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధ, తలిదండ్రులు పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ రాష్టస్థాయి ఎంపిక పోటీలకు ఎంపికైన మిలటరీ కాలనీ విద్యార్థులు

కర్నూలు, సెప్టెంబర్ 25. మనం న్యూస్ : కర్నూలు: కర్నూలు నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బీ. క్యాంప్ గ్రౌండ్లో ఈరోజు ఉదయం బాల బాలికల హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడా ఎంపిక పోటీలు జరిగాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిలటరీ కాలనీ విద్యార్థులు హ్యాండ్ బాల్ అండర్ -14 బాలికల విభాగంలో 8వ తరగతి విద్యార్థిని ఎం.అర్చన అండర్-17 బాలికల విభాగంలో 10వ తరగతి విద్యార్థిని ఎన్. గాయత్రి మరియు బాలల విభాగంలో అండర్-17 విభాగంలో ఏ. యశ్వంత్, అండర్ -14 విభాగంలో ఏ.సందీప్ ఎంపిక కావడం జరిగినది. రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడా పోటీలలో మిలటరీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక కావటం వలన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.రాజేశ్వరి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మయ్య, సీనియర్ ఉపాధ్యాయులు తిమ్మప్ప,కష్ణమూర్తి, శమిఉల్లా, కళావతి మరియు ఇతర ఉపాధ్యాయ బందము తదితరులు విద్యార్థులను అభినందించారు.

## అమ్మాయిలు సాధించారు.. ఇక అబ్బాయిలే తరువాయి!






చైనాలో జరుగుతున్న 19వ ఆసియా క్రీడల్లో భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. ఫేవరెట్‌గా బరిలోకి దిగి పసిడి పతకాన్ని ముద్దాడింది. ఈ పోటీల్లో ప్రధాన జట్టు కాకుండా రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో యువకుల తో కూడిన టీమిండియా బరిలోకి దిగనుంది. తెలంగాణ కుర్రాడు ఠాకూర్ తిలక్ వర్మకు ఆసియా క్రీడల జట్టులో చోటు దక్కిన విషయం తెలిసిందే. కానీ, ఆసియా క్రీడల చివరి రోజు పురుషుల క్రికెట్ గోల్డ్ మెడల్ మ్యాచ్ జరగనుంది. రోహిత్ శర్మ సారథ్యంలోని ప్రధాన జట్టు ఆస్ట్రేలియాతో మూడు వన్డే సిరీస్ ఆడుతోంది. అనంతరం అక్టోబర్ 5న వన్డే ప్రపంచ కప్ మొదలవ్వనుంది. 2 ఏండ్ల తర్వాత స్వదేశంలో జరుగనున్న ఈ మెగా టోర్నీలో టీమ్‌ఇండియా ట్రోఫీపై కన్నేసింది. అందుకని సెలెక్టర్లు యువకులతో కూడిన జట్టును ఆసియా గేమ్స్‌కు ఎంపిక చేశారు. మహిళల విభాగంలో భారత జట్టు నేరుగా క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టింది. వర్షం కారణంగా మయన్మార్‌తో మ్యాచ్ రద్దు అయినప్పటికీ మెరుగైన ర్యాంకింగ్స్ కారణంగా స్మృతి మంధాన సేన సెమీ ఫైనల్‌కు చేరింది. ఇక సెమీస్‌లో బంగ్లాదేశ్‌పై సునాయాస విజయం సాధించిన టీమ్ ఇండియా ఫైనల్లోనూ అదే జోరు కొనసాగించింది. శ్రీలంకతో సోమవారం జరిగిన జరిగిన టైటిల్ పోరులో హర్మన్‌ప్రీత్ బృందం 19 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి బంగారు పతకం కైవసం చేసుకుంది. తుదిపోరులో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 7 వికెట్ల నష్టానికి 116 పరుగులు చేసింది. స్మృతి మంధన (46), జెమీమా రోడ్రిగ్స్ మాత్రమే (42) రాణించారు. అనంతరం లంక 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 97 పరుగులకే పరిమితమైంది.

## నంబర్ 1 జట్టుకే ట్రోఫీ.. టీమిండియాకు సెంటిమెంట్ కలిసొచ్చేనా!



క్రికెట్లో ఆటగాళ్ల ప్రతిభతో పాటు అప్పుడప్పుడు సెంటిమెంట్లకూ చాలా ప్రాధాన్యం దక్కుతుంది. మరో పది రోజుల్లో భారత్ వేదికగా వన్డే ప్రపంచ కప్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఇలాంటి ఓ సెంటిమెంట్ భారత అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. అదేంటంటే.. రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు నంబర్ 1గా ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగుతోంది. గత రెండు పర్యాయాలు ర్యాంకింగ్స్లో అగ్రస్థానంలో ఉన్న జట్లే ట్రోఫీని ముద్దాడాయి. దాంతో ఈసారి కూడా అదే సెంటిమెంట్ కొనసాగుతుందని అభిమానులు భావిస్తున్నారు. మైకేల్ క్లార్క్ సారథ్యంలోని ఆస్ట్రేలియా జట్టు వన్డేల్లో నంబర్ 1 ర్యాంక్తో 2015లో వరల్ కప్లో అడుగుపెట్టింది. అంచనాలకు తగ్గట్టే రాణించి ఫైనల్ చేరింది. తుదిపోరులో న్యూజిలాండ్ను మట్టికరిపించి ఐదోసారి విశ్వ విజేతగా నిలిచింది. ఇక 2019లో ఇంగ్లండ్ వేదికగా జరిగిన వరల్ కప్లో ఆతిథ్య జట్టు నంబర్వన్ ర్యాంక్తోనే టైటిల్ వేట ప్రారంభించింది. బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్ విజృంభించంతో ఫైనల్లో న్యూజిలాండ్‌పై అద్భుత విజయం సాధించింది. అలా ఇయాన్ మోర్గాన్ సేన తొలిసారి వన్డే చాంపియన్గా అవతరించింది. దీంతో ముచ్చటగా మూడోసారి కూడా నంబర్ 1 జట్టే ట్రోఫీ గెలుస్తుందనే వార్తలు ఊపందుకున్నాయి. ఇదొక్కటే కాదు మరో సారుప్యత కూడా కనిపిస్తోంది. 2011 వరల్ కప్ నుంచి ఆతిథ్య జట్టే కప్పు నెగ్గుతూ వస్తోంది. 2011లో భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్ సంయుక్తంగా నిర్వహించిన వరల్డ్కప్లో ధోనీ సేన ట్రోఫీ కైవసం చేసుకుంది. 2015లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ఆతిథ్యమివ్వగా ఆసీస్ విజేతగా నిలిచింది. 2019లోనూ ఆతిథ్యమిచ్చిన ఇంగ్లండ్ జట్టే ప్రపంచకప్ ట్రోఫీని కొల్లగొట్టింది. ఈ సెంటిమెంట్ ప్రకారంగా చూసినా భారత్ ఆతిథ్య హోదాలో చాంపియన్‌గా నిలుస్తుదని మజీ క్రికెటర్లు, అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

## పాక్ జట్టుకు వీసా మంజూరు..

### రెండు రోజుల్లో హైదరాబాద్‌కు బాబర్ సేన



వన్డే వరల్డ్ కప్ పోటీలకు భారత్ రావాల్సిన పాకిస్థాన్ జట్టుకు వీసా ఓకే అయింది. ఇస్లామాబాద్‌లోని భారత దౌత్య కార్యాలయంలో వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో పాక్ బృందానికి వీసా మంజూరు చేశారు. దాంతో, రెండు రోజుల్లో బాబర్ ఆజాం నేతృత్వంలోని పాకిస్థాన్ జట్టు, సహాయక సిబ్బంది ఇండియాకు రానున్నారు. భారత వీసా కోసం పాక్ జట్టు నిరీక్షించాల్సి వచ్చింది. వీసా ఆలస్యం కావడంతో ముందే ప్లాన్ చేసుకున్న దుబాయ్ టీమ్ బాండింగ్ ట్రిప్పు పాక్ క్రికెట్ బోర్డు రద్దు చేసుకుంది. అంతేకాదు ఈ విషయంపై ఐసీసీకి ఫిర్యాదు కూడా చేసింది. అయితే.. వీసా ఓకే కావడంతో పాక్ ఆటగాళ్లు, సిబ్బంది ఇండియా విమానం ఎక్కేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రపంచ కప్ ముందు బాబర్ సేన హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో రెండు వామప్ మ్యాచ్లు ఆడనుంది.

## బోల్డ్ లుక్‌లో శ్రీముఖి



బోల్డ్‌కు కేరాఫ్ అడ్రస్ అయిన శ్రీముఖి తన లేటెస్ట్ లుక్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. హాట్ డ్రెస్‌లో ఈ బ్యూటీ మంటలు రేపింది. అందాలతో అదరగొట్టింది. దాంతో ఈ అమ్మడు హాట్ లుక్ వైరల్ గా మారింది. యాంకర్‌గా తన కేరీర్ ను ప్రారంభించింది శ్రీముఖి. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో కూడా నటించి ప్రేక్షకులకు దగ్గరైంది. పైగా, ఈ మధ్య అవకాశాలు కూడా పెరిగాయట. ఈ క్రమంలో బోల్డ్‌లుక్‌తోనూ శ్రీముఖి సోషల్ మీడియాలోనూ షేక్ చేస్తుంది. గ్లామర్ రోల్స్,, స్పెషల్ సాంగ్స్‌లో నటిస్తూ సెన్సేషన్‌గా మారడానికి శ్రీముఖి తెగ కష్ట పడిపోతుంది. తాజాగా శ్రీముఖి చేసిన ఫోటో షూట్ నెట్టింట వైరల్‌గా మారింది. టాప్‌లో హాఫ్ క్లీవేజ్ షోతో, టైట్ ఫిట్టింగ్ డ్రెస్‌తో, పలుచటి స్లీవ్ ధరించి నెట్టింట శ్రీముఖి గ్లామర్ బాంబ్ పేల్చింది. మత్తు ఫోజులతో మైమరిపించింది. ఈ కుర్ర భామ ఫొటోషూట్‌కు నెటిజన్లు కూడా ఫిదా అవుతున్నారు. లైక్స్, కామెంట్లు పెడుతూ వైరల్ చేస్తున్నారు.

మనం సినిమా

## క్రికెటర్ ప్రేమలో పూజా..

### మరి ఆ డైరెక్టర్ పరిస్థితి ఏంటి.. ?



బుట్టబొమ్మ పూజా హెగ్డే ప్రేమలో పడిందా.. ? అంటే .. నిజమే అని బాలీవుడ్ వర్గాలు కోడై కూస్తున్నాయి. గత రెండేళ్లుగా పూజాకు హిట్ అందుకుంది లేదు. ఇక పూజా కెరీర్ ఫినిష్ అని కొందరు.. ? పూజా కమ్ బ్యాక్ ఎప్పుడు ఇస్తుందో అని మరి కొందరు మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం పూజా హెగ్డే చేతిలో ఒక ప్రాజెక్ట్ మాత్ర మే ఉంది. ఈ మధ్యనే గుంటూరు కారం చిత్రం నుంచి బయటకు రావడంతో మంచి ఛాన్స్ ను మిస్ చేసుకుంది. ఇక ఆ చిత్రంలోనే ఈ భామ ఐటెం సాంగ్ చేస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సినిమాలు చేయకపోయినా కూడా సోషల్ మీడియాలో తన అందాల ఆరబోతతో కుర్ర కారుకు దగ్గరగానే ఉంటుంది. గతకొన్ని రోజులుగా పూజా .. ఒక క్రికెటర్ ప్రేమలో ఉందని బాలీవుడ్ మీడియాలో కథనా లు వస్తున్నాయి. అయితే ఆ క్రికెటర్ ఎవరు అనేది మాత్రం సస్పెన్స్‌గా ఉంచారు. ఇక దీంతో పూజా ప్రేమలో పడిందంటూ నెటిజన్స్ సైతం నమ్మేస్తున్నారు. అయితే ఇందులో నిజం ఎంత అనేది తెలియాల్సి ఉంది. ఇక ఈ విషయం తెలియడంతో నెటిజన్స్.. తమదైన రీతిలో కౌంటర్లు వేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఒక డైరెక్టర్ తో పూజా.. క్లోజ్‌గా ఉంటుందని వార్తలు వస్తున్న విషయం తెల్సిందే. ఇక ఇప్పుడు పూజా క్రికెటర్‌తో ప్రేమలో పడితే డైరెక్టర్ పరిస్థితి ఏంటో అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఇలాంటి సమయంలో పూజాకు ఇది మరో పెద్ద దెబ్బ అని చెప్పుకొస్తున్నారు. ఎందుకంటే .. ప్రస్తుతం పూజా కెరీర్‌ను చక్కదిద్దుకునే సమయంలో ఇలాంటి రూమర్స్ మంచిది కాదని కొందరు చెప్పుకొస్తున్నారు.

## 'కన్నప్ప' కోసం 600 మంది త్యాగం చేశారు

### డ్రీమ్ ప్రాజెక్ట్‌పై మంచు విష్ణు పోస్ట్



హీరో మంచు విష్ణు కలల ప్రాజెక్టు 'కన్నప్ప'. ఇటీవల పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ న్యూజిలాండ్లో సోమవారం మొదలైంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా తెలియజేస్తూ ప్రేక్షకుల ఆశీస్సులు కోరారు విష్ణు. ''ఇది నా ఏడేళ్ల కల. శివపార్వతుల ఆశీస్సులతో సాకారమైంది. ఈ సినిమాలో భాగమైన ప్రతి ఒక్కరికీ ఎనిమిది నెలలుగా విశ్రాంతి లేదు. ఈ ప్రయాణంలో నిద్రలేని రాత్రులెన్నో! పండగ వేడుకలకు దూరంగా ఉన్నాం. సెలవులు లేవు. ఆందోళన, భయం ఇంకా వెంటాడుతూనే ఉన్నప్పటికీ మనస్సు దృఢంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా నటీనటులు, సాంకేతికనిపుణులు కలిపి మొత్తం 600 మంది ఎన్నో త్యాగాలు చేసి కన్నప్ప కోసం న్యూజిలాండ్ వచ్చారు'. ''కన్నప్ప' సినిమా కాన్సెప్టును నటుడు తనికెళ్ల భరణి ఏడేళ్ల క్రితం నాతో పంచుకున్నారు. దాన్ని మరింత పెద్దగా తీర్చిదిద్దేందుకు పలువురు ప్రతిభావంతులను సంప్రదించా. ఈ స్క్రిప్టు లార్జర్ దేన్ లైఫ్‌గా మారేందుకు రచయితలు పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్ర ప్రసాద్, తోటపల్లి సాయినాథ్, తోట ప్రసాద్, దర్శకులు నాగేశ్వర రెడ్డి, ఈశ్వర్ రెడ్డి కలిసి సహకారం అందించారు. 'నేను ఇది చేయగలనా?' అని సందేహంలో ఉన్న నన్ను నాన్న నమ్మారు. సపోర్ట్‌గా నిలిచారు. సోదరుడు వినయ్ మోటివేట్ చేశాడు. ఇందులో సూపర్‌స్టార్లు నటిస్తున్నారని చెప్పేందుకు చాలా ఆనందంగా ఉంది. ఆ జాబితాను త్వరలోనే ప్రకటిస్తా. చిత్రీకరణ పూర్తయ్యే వరకు ఎలాంటి దృశ్యాలు/వివరాలు బయటకు రాకుండా మా వంతు ప్రయత్నం చేస్తున్నప్పటికీ లీకుల బెడద సవాలుగా మారుతోంది. ఈ సినిమా అప్డేట్స్ కోసం నిర్మాణ సంస్థ 'ఎక్స్' (ట్విటర్) హ్యాండిల్‌ని అనుసరించాలని సినీ అభిమానుల కు విజ్ఞప్తి చేస్తున్నా. సినిమా ప్రారంభమైన సందర్భంగా మీ ప్రేమ, మద్దతు కోరుతున్నా. 'కన్నప్ప' ఓ సినిమా మాత్రమే కాదు ప్రేమ, అంకిత భావం, అచంచల విశ్వాసంతో కూడిన శ్రమ'' అని పేర్కొన్నారు. స్టార్ ప్లస్లో 'మహాభారత' సిరీస్‌ను తెరకెక్కించిన ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకంపై మోహన్‌బాబు, మంచు విష్ణు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కథానాయికగా నుపుర్ సనన్ ఎంపికైనా డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఆమె వైదొలిగారు. మరోవైపు, ఈ సినిమాలో ప్రభాస్, నయనతార కీలక పాత్రలు పోషించే అవకాశాలున్నాయంటూ రూమర్స్ వచ్చాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.